



PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్








నల్లగొండ | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | బుధవారం 08, జులై 2026 | సంపుటి :1 సంచిక : 186 | పేజీలు : 8 , వెల.2.00


## సిరియాలో భారీ పేలుడు..

# ఫ్రాన్స్ అధ్యక్షుడికి తప్పిన ముప్పు



డెమాస్కస్,

సిరియా రాజధాని డమాస్కస్( నగరంలో ఇవాళ (మంగళవారం) భారీ పేలుడు సంభవించింది. సిరియాలో తలెత్తిన చరిత్రాత్మక రాజకీయ మార్పుల తర్వాత, మాజీ అధ్యక్షుడు బషర్ అల్-అసద్ పతనం అనంతరం అక్కడి పర్యటనకు వచ్చిన మొట్టమొదటి ప్రముఖ యూరోపియన్ యూనియన్ (జుఖ) దేశాధినేతగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ రికార్డు సృష్టించారు. అయితే, ఆయన పర్యటన సాగుతున్న తరుణంలోనే ఈ పేలుడు సంభవించడం తీవ్ర కలకలం రేపింది.



## మస్క్ ఇక ట్రిలియనీర్ కాదు..

# స్పేస్ ఎక్స్ షేర్ల భారీ పతనమే కారణం..

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ట్రిలియనీర్ హోదాను కోల్పోయారు. చరిత్రలోనే అతి పెద్ద ఐపీఓగా సంచలనం సృష్టించిన స్పేస్ ఎక్స్ షేర్లు భారీగా పడిపోవడంతో మస్క్ సంపద ట్రిలియన్ డాలర్ల దిగువకు చేరింది. ప్రస్తుతం ఆయన నికర ఆస్తుల విలువ సుమారు 992 నుంచి 997 బిలియన్ డాలర్ల మధ్యకు వచ్చేసింది.

2



## సీఎం విజయ్‌కి మద్రాసు

# హైకోర్టు నోటీసులు

తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ఎన్నికల విజయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను మద్రాస్ హైకోర్టు విచారణకు స్వీకరించింది. క్రీడా శాఖ మంత్రి ఆదవ్ అర్జున సాధించిన విజయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కూడా జస్టిస్ వీ లక్ష్మీనారాయణన్ ఏకసభ్య ధర్మాసనం విచారణకు స్వీకరించింది. పిటిషన్లలో ఉన్న కొన్ని సాంకేతిక లోపాలను వారం రోజుల్లోగా సరిదిద్దాలని హైకోర్టు పిటిషనర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

2



## డిజిటల్ గవర్నెన్స్‌తో పారదర్శక

# పరిపాలన అందిస్తాం

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో ఈరోజు(మంగళవారం) ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. డిజిటల్ గవర్నెన్స్ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసి, అవసరమైన చట్టాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పరిపాలన వ్యవస్థను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేస్తూ ముందుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.



- పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేస్తూ ముందుకెళ్లాలని దిశానిర్దేశం
- సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్
- డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తిస్థాయి కసరత్తు చేసేందుకు ఒక కమిటీ
- 100 రోజుల్లో ఆ కమిటీకి నివేదిక సమర్పించి ఒక కొలిక్కి తీసుకురావాలి
- జీతాలు చెల్లించని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలపై కఠిన చర్యలు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



2 లో..

## సింగరేణికి కేంద్రం పూర్తి

# సహాయ సహకారాలు



దేశాభివృద్ధి విషయంలో సహకార సమాఖ్య విధానంతో అన్ని రాష్ట్రాలు కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్(రాజజూ) అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లుగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు.

2



## హైదరాబాద్‌లో దారుణం..

# భర్తను చంపి పూడ్చిపెట్టిన భార్య

వార్త 2లో

## బీఎల్‌వోలను ఎంఐఎం,

# కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారు

బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని(జజూ) ఆ పార్టీ బృందం కలిసింది. ఈ సందర్భంగా ా×= విషయంలో ఎంఐఎం పార్టీ వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదని రాంచందర్ రావు ఫిర్యాదు చేశారు. ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సీఈవోను కోరారు. ఎంఐఎం, కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని తెలిపారు.

2



# స్మగ్లర్లపై కఠిన చర్యలు.. డీజీపీ సీవీ ఆనంద్ వార్నింగ్

2



పోలీస్ వ్యవస్థలో అవినీతిని నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. ప్రలోభాలకు లొంగవద్దని సిబ్బందిని కోరుతున్నామని అన్నారు.

## టీఆర్ఎస్ పార్టీ పేరుపై

# కవితకు ఢిల్లీ హైకోర్టులో ఊరట..

2



టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) పార్టీ పేరు కేటాయింపు వివాదంలో కల్వకుంట్ల కవితకు ఢిల్లీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది.

# మస్క్ ఇక ట్రిలియనీర్ కాదు.. స్పేస్ ఎక్స్ షేర్ల భారీ పతనమే కారణం..

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ట్రిలియనీర్ హోదాను కోల్పోయారు. చరిత్రలోనే అతి పెద్ద ఐపీఓగా సంచలనం సృష్టించిన స్పేస్ ఎక్స్ షేర్లు భారీగా పడిపోవడంతో మస్క్ సంపద ట్రిలియన్ డాలర్ల దిగువకు చేరింది. ప్రస్తుతం ఆయన నికర ఆస్తుల విలువ సుమారు 992 నుంచి 997 బిలియన్ డాలర్ల మధ్యకు వచ్చేసింది. అయినప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా మస్క్ కొనసాగుతున్నారు జూన్‌లో స్పేస్‌ఎక్స్ ఐపీఓ భారీగా విజయవంతమైంది. ఒక్కో షేరుకు 135 డాలర్ల ప్రారంభ ధరను నిర్ణయిస్తూ, దాదాపు 75 బిలియన్ డాలర్లను సమీకరించేందుకు సంస్థ ప్రణాళిక వేసింది. తొలి రోజున స్పేస్ ఎక్స్ షేర్లు ఒక్కొక్కటి 150 డాలర్ల వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టి ఆ తర్వాత మరింత పైకి వెళ్లాయి. దీంతో మస్క్ ప్రపంచ తొలి ట్రిలియనీర్‌గా నిలిచారు. మస్క్ వ్యక్తిగత సంపద 1.2 ట్రిలియన్ డాలర్లను దాటి, ఆర్థిక చరిత్రను తిరగరాసింది. అయితే ఆ ఉత్సాహం ఎక్కువకాలం నిలవలేదుజులై ప్రారంభం నుంచి స్పేస్ ఎక్స్ షేర్లు కిందికి రావడం మొదలైంది. గరిష్ఠ స్థాయి నుంచి 30 శాతానికి పైగా పడిపోయాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువలో వందల బిలియన్ డాలర్లు ఆవిరయ్యాయి. ఈ ప్రభావం నేరుగా మస్క్ వ్యక్తిగత సంపదపై పడటంతో ఆయన ట్రిలియన్ డాలర్ల మార్కును కోల్పోయారుఐపీఓ తర్వాత స్పేస్ ఎక్స్ షేర్లు వేగంగా పెరగడంతో పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. అలాగే కంపెనీ విలువపై ఆందోళనలు పెరగడం, అధిక విలువల వద్ద కొనుగోళ్లపై జాగ్రత్తలు పెరగడం వంటి అంశాలు షేర్ల పతనానికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. అయినప్పటికీ దీర్ఘకాలంలో స్పేస్ ఎక్స్ సంస్థ మంచి లాభాలనే అందించగలదనే అంచనాలు వెలువడుతున్నాయి.

# డిజిటల్ గవర్నెన్స్‌తో పారదర్శక పరిపాలన అందిస్తాం

## పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేస్తూ ముందుకెళ్లాలని దిశానిర్దేశం

## సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్

## డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తిస్థాయి కసరత్తు చేసేందుకు ఒక కమిటీ

## 100 రోజుల్లో ఆ కమిటీకి నివేదిక సమర్పించి ఒక కొలిక్కి తీసుకురాలి

## జీతాలు చెల్లించని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలపై కఠిన చర్యలు

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో ఈరోజు(మంగళవారం) ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. డిజిటల్ గవర్నెన్స్ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసి, అవసరమైన చట్టాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పరిపాలన సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు అందించేందుకు వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. వివిధ విభాగాల్లోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను డిజిటలైజ్ చేయాలని నిర్దేశించారు. డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తిస్థాయి కసరత్తు చేసేందుకు ఒక కమిటీని నియమిస్తున్నట్లు తెలిపారు. 100




వ్యవస్థను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేస్తూ ముందుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని సీఎం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ రోజుల్లో ఆ కమిటీకి నివేదిక సమర్పించి ఒక కొలిక్కి తీసుకురాలని ఆదేశించారు. ప్రభుత్వం చెల్లింపులు చేసినా సమయానికి ఉద్యోగులకు జీతాలు చెల్లించని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# సీఎం విజయ్‌కి మద్రాసు హైకోర్టు నోటీసులు

ఇంటర్‌నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ఎన్నికల విజయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను మద్రాస్ హైకోర్టు విచారణకు స్వీకరించింది. క్రీడా శాఖ మంత్రి ఆదవ్ అర్జున సాధించిన విజయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కూడా జస్టిస్ వీ లక్ష్మీనారాయణన్ ఏకసభ్య ధర్మాసనం విచారణకు స్వీకరించింది. పిటిషన్లలో ఉన్న కొన్ని సాంకేతిక లోపాలను వారం రోజుల్లోగా సరిదిద్దాలని హైకోర్టు పిటిషనర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సాంకేతిక ప్రక్రియ పూర్తయిన తర్వాత సీఎం విజయ్, మంత్రి ఆదవ్ అర్జునకు 3 వారాల గడువిస్తూ రిజిస్ట్రీ నోటీసులు జారీ చేయనున్నారు.ఎన్నికల పిటిషన్ల విచారణను అత్యంత వేగంగా.. ఆరు నెలలలోపే పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి స్పష్టం చేశారు. కాగా, నామినేషన్ అఫిడవిట్‌లో పెండింగ్ కేసుల వివరాలు దాచారని, ఎన్నికల ఖర్చులను పూర్తిగా చూపలేదని విజయ్‌పై డీఎంకే అభ్యర్థి ఇనిగో ఇరుదయరాజ్ ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారంలో చట్ట విరుద్ధంగా చిన్నపిల్లలను ఉపయోగించుకున్నారంటూ ఇనిగో తన పిటిషన్‌లో ప్రస్తావించారు. విజయ్ విజయాన్ని రద్దు చేసి తనను విజేతగా ప్రకటించాలని, అలాగే తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గ ఉపఎన్నికపై స్టే విధించాలని డీఎంకే అభ్యర్థి ఇనిగో కోరారు.

# బీఎల్‌వోలను ఎంఐఎం, కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారు: రాంచందర్‌రావు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని(జజుూ) ఆ పార్టీ బృందం కలిసింది. ఈ సందర్భంగా ూ×= విషయంలో ఎంఐఎం పార్టీ వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదని రాంచందర్ రావు ఫిర్యాదు చేశారు. ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సీఈవోను కోరారు. అనంతరం బీజేపీ తెలంగాణ చీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. పలు ప్రాంతాల్లో బీఎల్‌వో(దీూ)లను ఎంఐఎం, కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని తెలిపారు. ఇంటింటికీ వెళ్లకుండా బీఎల్‌ఓలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పలువురు ఓటర్లకు ఫారాలు అందడం లేదని రాంచందర్ రావు తెలిపారు. తెలుగు ఫారాలతో ఇతర రాష్ట్రాల ఓటర్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. హైదరాబాదే కాకుండా అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఇంగ్లీషు ఫారాలు అందించాలని కోరినట్లు తెలిపారు. ఓటర్ల జాబితా లోపాలపై చర్యలు తీసుకోవాలని సీఈవోను కోరినట్లు రాంచందర్‌రావు పేర్కొన్నారు.

# టీఆర్‌ఎస్ పార్టీ పేరుపై కవితకు ఢిల్లీ హైకోర్టులో ఊరట..

న్యూఢిల్లీ: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

టీఆర్‌ఎస్ (తెలంగాణ రక్షణ సేన) పార్టీ పేరు కేటాయింపు వివాదంలో కల్వకుంట్ల కవితకు ఢిల్లీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. టీఆర్‌ఎస్ పేరును కేటాయించడం సాధ్యం కాదంటూ కేంద్ర ఎన్నికల సంఘం (జుజ×) ఈ ఏడాది మే 12, జూన్ 23 తేదీల్లో నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై వారం రోజుల్లో సమాధానం ఇవ్వడానికి కవితకు అవకాశం కల్పిస్తూ ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఎన్నికల సంఘం నోటీసులకు ఇప్పటివరకు స్పందించని కవిత.. నేరుగా ఈరోజు(మంగళవారం) ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం వారం రోజుల్లో కవిత తన అభిప్రాయాలను తెలిపిన తర్వాత వ్యక్తిగతంగానూ ఆమె వాదనలు విని తుది నిర్ణయం తీసుకోవాలని ఈసీకి హైకోర్టు సూచించింది. విచారణ సందర్భంగా ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కీలక అంశాలను కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికే టీఆర్‌ఎస్ పేరుతో పోలిక ఉన్న రెండు రాజకీయ పార్టీలు నమోదై ఉన్నందున అదే పేరును కవితకు కేటాయించడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. అంతేకాకుండా టీఆర్‌ఎస్ పేరుపై వెయ్యికి పైగా అభ్యంతరాలు వచ్చాయని, గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ఎవరికీ వ్యక్తిగతంగా వాదనలు వినడానికి అవకాశం ఇవ్వలేదని కోర్టుకు వివరించారు. టీఆర్‌ఎస్ పేరును కేటాయించడం సాధ్యం కాదని ఇప్పటికే కవితకు స్పష్టం చేసినట్లు ఈసీ తరఫు న్యాయవాది తెలిపారు.మరోవైపు కవిత తరఫు న్యాయవాది మాత్రం టీఆర్‌ఎస్ పేరును ఆమెకు కేటాయించాలని కోర్టులో వాదనలు వినిపించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నోటీసుల నేపథ్యంలో కవితకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వకుండానే ప్రతికూల నిర్ణయం తీసుకోవడం సముచితం కాదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరు పక్షాల వాదనలు విన్న ఢిల్లీ హైకోర్టు వారం రోజుల్లో కవిత అభిప్రాయాలను తెలిపిన తర్వాత వ్యక్తిగతంగానూ ఆమె వాదనలు విని తుది నిర్ణయం తీసుకోవాలని ఈసీకి ఢిల్లీ హైకోర్టు సూచించింది.

# సింగరేణికి కేంద్రం పూర్తి సహాయ సహకారాలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

దేశాభివృద్ధి విషయంలో సహకార సమాఖ్య విధానంతో అన్ని రాష్ట్రాలు కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్(ూజజూ) అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లుగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. 39 వర్కింగ్ మైన్స్‌లో 21 అండర్ గ్రౌండ్ మైన్స్, 18 ఓపెన్ కాస్ట్ మైన్స్ ఉన్నాయని.. సుమార్ 6 నుంచి 8 జిల్లాల్లో సింగరేణి బొగ్గు గనులు విస్తరించి ఉన్నాయని అన్నారు. లక్షలాది ప్రజల గుండెచప్పుడు సింగరేణి అని వెల్లడించారు.సింగరేణికి సంబంధించిన మేజర్ మైనింగ్ ప్రాజెక్టుల ఎన్విరాన్‌మెంటల్, ఫారెస్ట్ క్లియరెన్స్‌లను వేగవంతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలోనూ సింగరేణి కార్మికులు భాగస్వాములయ్యారని తెలిపారు. కార్మికుల ధైర్యాన్ని తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరన్నారు. ఒడిశాలో నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి వచ్చేలా కృషి చేసినట్లు తెలిపారు. సింగరేణి పురోగతికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణతో పాటుగా ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు గనుల వేలంలో పాల్గొనేలా సింగరేణి ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లో సుమారు 340 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్నాయన్నారు. 30 నుంచి 35 సంవత్సరాలకు సరిపోయే బొగ్గు ఉందని తెలిపారు. ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం సింగరేణికి లభించిందని.. దీని వల్ల సింగరేణికి సుమారు రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉందన్నారు.సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గనులు కేటాయించామని కిషన్ రెడ్డి తెలిపారు. తాడిచర్ల-2 బొగ్గు గనులపై తుది నిర్ణయం తీసుకున్నామన్నారు. దాదాపు 182 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్న ఈ బ్లాక్ ద్వారా.. ఏటా 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుందన్నారు. దాదాపు 40 నుంచి 50 ఏళ్ల పాటు ఈ గని నుంచి బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని చెప్పుకొచ్చారు. దీని ద్వారా మొత్తంగా రూ.64,000 కోట్లకు పైగా రెవెన్యూ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. నేరుగా సింగరేణికి ఈ గని ఇవ్వడం ద్వారా ఆక్షన్ ప్రీమియం చెల్లింపు లేని కారణంగా ఆ సంస్థకు కనీసం రూ.2,550 కోట్లు మిగులుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి రాయల్టీ సహా వివిధ మార్గాల్లో దాదాపు రూ.16 వేల కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# స్మగ్లర్లపై కఠిన చర్యలు.. డీజీపీ సీవీ ఆనంద్ వార్నింగ్

ఖమ్మం జిల్లా, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

పోలీస్ వ్యవస్థలో అవినీతిని నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. ప్రలోభాలకు లొంగవద్దని సిబ్బందిని కోరుతున్నామని అన్నారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం జిల్లాలో డీజీపీ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఖమ్మం కమిషనరేట్‌లో సిబ్బంది పనితీరుపై సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాల పర్యటనలో భాగంగా ఖమ్మం కమిషనరేట్‌కి వచ్చానని తెలిపారు. ఖమ్మం తెలంగాణ రాష్ట్రానికి ముఖద్వారంగా ఉందని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణపై సమీక్షించానని పేర్కొన్నారు.

### ఏఐపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం..

గత మూడేళ్లుగా జరుగుతున్న నేరాలపై సమీక్షించామని డీజీపీ తెలిపారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నామని చెప్పారు. 6500 మంది అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించామని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించామని అన్నారు. ప్రతి రోజూ 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సిబ్బంది పనిభారంపై చర్చించామని చెప్పుకొచ్చారు. ఏఐపై సిబ్బందికి ప్రత్యేకమైన శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. మాదకద్రవ్యాలపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు.

### ప్రత్యేక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌ను తీసుకువస్తున్నాం..

స్మగ్లర్లపై చాలా కఠినంగా చర్యలు తీసుకుంటామని డీజీపీ హెచ్చరించారు. ఛత్తీస్‌ఘడ్, ఏపీ, ఒడిశా రాష్ట్రాల నుంచి ఫెడ్లర్లు వస్తున్నారని అన్నారు. సరిహద్దుల్లో గట్టి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సైబర్ క్రైంపై గట్టి నిఘా ఉంచామని వెల్లడించారు. సోషల్ మీడియాలో అసాంఘిక కార్యకలాపాలను ప్రచారం చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ బ్యూరో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. ట్రాఫిక్ సిస్టమ్‌ను మెరుగుపరిచేందుకు ప్రత్యేక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌ను తీసుకువస్తున్నామని వెల్లడించారు. హైవేలపై అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వాహనాలను పార్కింగ్ చేస్తున్నారని.. దీనివల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో దారుణం.. భర్తను చంపి పూడ్చిపెట్టిన భార్య

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

నగరంలోని మియాపూర్‌లో దారుణం జరిగింది. కట్టుకున్న భర్తను ప్రియుడితో కలిసి భార్య అత్యంత కిరాతంగా హత్య చేసింది. ఆ తరువాత భర్త కనిపించడం లేదంటూ గతేడాది నవంబర్‌లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసుగా నమోదు చేసిన మియాపూర్ పోలీసులు.. దర్యాప్తు చేపట్టగా అసలు నిజాలు బయటకు వచ్చాయి. ఏడు నెలల తర్వాత ఈ కేసులో భార్యే హంతకురాలిగా పోలీసులు తేల్చారు. భర్తను భార్యే హత్య చేసి ఆపై కనపించడం లేదంటూ నాటకం ఆడినట్లు పోలీసులు గుర్తించారు. దర్యాప్తులో భాగంగా భార్య కాల్ రికార్డ్స్‌ను, సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. ఈ క్రమంలో ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు.భర్తను చంపి మృతదేహాన్ని మహారాష్ట్ర బోర్డర్ వరకు తరలించి పూడ్చిపెట్టినట్లు పోలీసులు తెలిపారు. స్థానిక పోలీసుల సహాయంతో మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడు వెంకటేష్(45)గా గుర్తించారు. తన ప్రేమ వ్యవహారానికి భర్త అడ్డుగా ఉన్నాడనే కారణంతో వెంకటేష్‌ను హత్య చేసినట్లు పోలీసుల విచారణలో భార్య అంగీకరించింది. ప్రస్తుతం నిందితురాలిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆమె ప్రియుడిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ప్రియుడి కోసం కట్టుకున్న భర్తను భార్య హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# జాతీయ వారసత్వ సంపదగా ములుగు జిల్లా పాలంపేట శివాలయం..

ములుగు,

జిల్లా చారిత్రక వైభవానికి మరో అంతర్జాతీయ గుర్తింపు దక్కింది. ప్రపంచ ప్రసిద్ధ రామప్ప దేవాలయానికి అత్యంత సమీపంలో ఉన్న పాలంపేట శివాలయానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాధాన్యత హోదా కల్పించింది. ఈ ప్రాచీన ఆలయాన్ని జాతీయ వారసత్వ సంపదగా గుర్తిస్తూ కేంద్ర సాంస్కృతిక శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ కట్టడం ఇప్పటివరకు సరైన నిధులు, పర్యవేక్షణ లేక వెలుగులోకి రాలేకపోయింది. అయితే కేంద్రం తాజాగా తీసుకున్న నిర్ణయంతో ఈ ఆలయ రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి.ఈ అధికారిక ప్రకటనతో పాలంపేట శివాలయం ఇకపై పూర్తిగా భారతీయ పురావస్తు



శాఖ ఆధీనంలోకి వెళ్లనుంది. దీంతో పాటు, నేషనల్ మాన్యుమెంట్స్ అథారిటీ ప్రత్యేక పర్యవేక్షణలో ఈ ఆలయ రక్షణ చర్యలు కొనసాగనున్నాయి. ఆలయ నిర్మాణ శైలి దెబ్బతినకుండా, పురాతన కట్టడాల పరిరక్షణ చట్టాల ప్రకారం ఇక్కడ అభివృద్ధి పనులు జరగనున్నాయి. రామప్ప దేవాలయాన్ని సందర్శించే పర్యాటకులు, భక్తులకు ఈ పాలంపేట శివాలయం కూడా ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక, చారిత్రక కేంద్రంగా మారబోతోంది. ఈ ప్రాంతంలో పర్యాటక రంగం మరింత వృద్ధి చెంది, స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అరుణ్ సమాచారం


# సీజనల్ వ్యాధులపై యుద్ధానికి 108 సర్వ సన్నద్ధం

## వేగవంతమైన వైద్యసేవలతో ప్రజారోగ్యానికి అండగా 108

### ప్రతి అంబులెన్స్‌లో అత్యవసర మందులు, వైద్య పరికరాలు సిద్ధం

**అమరావతి,**

వర్షాకాలం సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశాల నేపథ్యంలో ప్రజలకు సకాలంలో అత్యవసర వైద్యసేవలు అందించేందుకు 108 అంబులెన్స్ సేవలు పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా కాలానుగుణ వ్యాధులతో పాటు పాములు, తేళ్లు, ఇతర విష కీటకాల కాట్లు, విద్యుత్ ప్రమాదాలు, నీటిలో మునిగే ఘటనలు పెరిగే అవకాశం అవకాశం ఉంది. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాలు, వ్యవసాయ పొలాలు, ఏజెన్సీ ప్రాంతాలు, అడవులకు సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అత్యవసర వైద్య సేవలు వేగంగా అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నారు. వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినడం, నీటిమునక ప్రాంతాలు ఏర్పడటం వంటి పరిస్థితుల్లోనూ బాధితులకు వీలైనంత త్వరగా వైద్య సహాయం అందించేందుకు 108 బృందాలు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నాయి.గోల్డెన్ అవర్ లో స్పందనవర్షాకాల అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని 108 అంబులెన్స్‌లలో అవసరమైన అత్యవసర మందులు, ఆక్సిజన్, ప్రాథమిక ప్రాణరక్షక పరికరాలు, ఇతర వైద్య సామగ్రిని అందుబాటులో ఉంచారు. అత్యవసర పరిస్థితుల్లో సమయానికి స్పందించేలా ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు (ఇఓఒ), పైలట్లకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశారు. గోల్డెన్ అవర్‌లో బాధితులకు ప్రాథమిక చికిత్స అందించి సమీప ఆసుపత్రికి సురక్షితంగా తరలించేందుకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చోట అదనపు సమన్వయంతో సేవలు అందిస్తున్నారు.ప్రాణాధారంగా 108గత ఏడాది (జూలై 2025?జూన్ 2026) కాలంలో 108 సేవలు వర్షాకాలంలో ఎక్కువగా కనిపించే అత్యవసర పరిస్థితుల్లో వేలాది మందికి ప్రాణాధారంగా నిలిచాయి. ఈ కాలంలో జ్వరానికి సంబంధించిన 28,933 అత్యవసర కేసులు, జంతువులు/విష కీటకాల కాట్లకు సంబంధించిన 14,353 కేసులు, విద్యుత్ షాక్‌కు సంబంధించిన 2,194 కేసులు, నీటిలో మునిగిన 718 కేసులు, పిడుగుపాటుకు సంబంధించిన 96 కేసులకు సకాలంలో స్పందించి అత్యవసర వైద్య సేవలు అందించాయి. ఈ గణాంకాలు వర్షాకాలంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో సమయానికి అందే వైద్య




సహాయమే ప్రాణాలను కాపాడగలదని ఈ ఘటనలు మరోసారి నిరూపించాయి.వర్షాకాలంలో ముఖ్యంగా పాములు, తేళ్లు, ఇతర విష కీటకాలు నివాస ప్రాంతాల్లోకి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అలాగే భారీ వర్షాల సమయంలో నీటిలో మునిగే ప్రమాదాలు, విద్యుత్ తీగలు తెగిపడటం వల్ల విద్యుత్ షాక్ ఘటనలు, వైరల్ జ్వరాలు వంటి అత్యవసర పరిస్థితులు కూడా పెరుగుతుంటాయి. ఇలాంటి సందర్భాల్లో ప్రజలు భయాందోళనలకు గురికాకుండా వెంటనే 108 సేవలను ఆశ్రయించాలని అధికారులు సూచిస్తున్నారు. స్థానిక చికిత్సలపై ఆధారపడకుండా వైద్య నిపుణుల సహాయం పొందడం వల్ల ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు మెరుగవుతాయి.( పజారోగ్యమే లక్ష్యంఈ సందర్భంగా భవ్య హెల్త్ కేర్ మీడియా కోఆర్డినేటర్ మాట్లాడుతూ... ప్రజల ప్రాణాలను కాపాడడమే 108 సేవల ప్రధాన లక్ష్యమని తెలిపారు. వర్షాకాలంలో ఎదురయ్యే ప్రతి అత్యవసర పరిస్థితికి సిద్ధంగా ఉండేలా అంబులెన్స్‌లు, సిబ్బంది, వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచామని చెప్పారు. పాము లేదా విష కీటకం కాటు, విద్యుత్ షాక్, నీటిలో మునిగే ప్రమాదం, తీవ్ర జ్వరం లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా వెంటనే 108కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అప్రమత్తతతో పాటు సమయానికి అందే అత్యవసర వైద్య సేవలే అనేక ప్రాణాలను కాపాడగలవని పేర్కొన్నారు.

వర్షాకాలంలో ప్రజలకు 108 సూచనలువానాకాలంలో ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలిదోమల నివారణ చర్యలు చేపట్టాలని, శుద్ధి చేసిన తాగునీరు మాత్రమే వినియోగించాలిఅనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని లేదా వైద్యులను సంప్రదించాలిపాము లేదా విష కీటకం కాటు పడితే స్థానిక చికిత్సలకు వెళ్లకుండా వెంటనే 108కు కాల్ చేయాలినీటిలో మునిగిన వ్యక్తికి వీలైనంత త్వరగా అత్యవసర వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలితెగిపడిన విద్యుత్ తీగలు లేదా నీటిలో ఉన్న విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలిఅధిక జ్వరం, స్పృహ కోల్పోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్య సహాయం పొందాలిభారీ వర్షాలు, వరదల సమయంలో అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి.

## గురుకులాల్లో నాణ్యమైన భోజనం కరువు

### ఎమ్మెల్యే కోవ లక్ష్మ విమర్శలు

**ఆసిఫాబాద్**

కేసీఆర్ ప్రారంభించిన గురుకులాల్లో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన అందించారని ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి అన్నారు. వాటిని ఇప్పుడు అధ్వాన్నంగా మార్చారని అన్నారు. నాణ్యమైన భోజనం కూడా పెట్టడం లేదన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం బుసిమెట్టలోని గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో కంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన బిడ్డల చదువుకు , భద్రతకు నాటి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కంపౌండ్ వాల్ నిర్మాణం పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్, ఫాక్స్ చైర్మన్ కొడప హన్ను పటేల్, జైనూర్ సర్పంచ్ కొడప ప్రకాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇంతియాజులాల, అధికారులు పాల్గొన్నారు.

## మత్స్య అభివృద్ధి పథకాలతో మత్స్యకారులకు మేలు

### కలెక్టర్ గరిమా అగర్వాల్ వెల్లడి

**రాజన్నసిరిసిల**

ప్రభుత్వం అమలు చేస్తున్న మత్స్య అభివృద్ధి పథకాలు గ్రామీణ మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం చేస్తున్నాయని, చేపల ఉత్పత్తి పెరగడంతో వారి ఆదాయం గణనీయంగా పెరుగుతోందని రాజన్నసిరిసిల్ల కలెక్టర్ గరిమా అగర్వాల్ తెలిపారు. ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు కమిటీ సభ్యులు సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్‌తో సమావేశమై జిల్లాలో అమలవుతున్న మత్స్య అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. సహకార సంఘాలకు అందిస్తున్న ఆర్థిక సహాయం, చేప పిల్లల ఉత్పత్తి, మార్కెటింగ్, మత్స్యకారుల సంక్షేమానికి చేపడుతున్న చర్యలను కలెక్టర్ బృందానికి వివరించారు. అనంతరం బృందం బోయినపల్లి మండలంలోని నర్సింగాపూర్ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించి ఉత్పత్తి విధానం, నిర్వహణ, ఆదాయ వనరులు, ప్రభుత్వ సహకారంపై క్షేత్రస్థాయిలో పరిశీలించింది. చేపల ఉత్పత్తి పెంపుతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు మత్స్యకార కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని అధికారులు వివరించారు. ఈ పర్యటనలో వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు జూలియన్ మిలియన్, అనుజా శుక్లా, ఆర్పీ సిలార్డ్, ఇంతిసార్ ఎ. సిద్ధిఖీ, దీపా సుమన్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత కుటుంబానికి చాడ పరామర్శ

**కరీంనగం**

చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు దొంతరవేణి వెంకన్న కుటుంబాన్ని సోమవారం సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పరామర్శించారు. వెంకన్న సీపీఐకి అంకితభావంతో పనిచేస్తూ విధేయుడుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడని అన్నారు. గ్రామ కార్యదర్శి, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పార్టీ అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా అమలు చేసేవాడని కొనియాడారు.వెంకన్న మృతి పార్టీకి తీరనిలోటని అన్నారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందే స్వామి, మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉన్నారు

## ఈఎస్ఐ ఆస్పత్రి త్వరితగతిన నిర్మించాలి

### కలెక్టర్‌ను కోరిన ఐక్యవేదిక ప్రతినిధులు

**కరీంనగర్,**

:రామగుండం నియోజక వర్గానికి మంజూరైన ఈఎస్ఐ ఆస్పత్రి త్వరితగతిన నిర్మించాలని స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. వేదిక ప్రతినిధులు మ్దదెల దినేష్, గోలివాడ చంద్రకళ, దుర్గం నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆస్పత్రి స్థల సేకరణ, నిర్మాణంలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. దీంతో అసంఘటిత కార్మికులు వైద్య సేవలకు నోచుకోవడం లేదని మండిపడ్డారు. వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.వంద కోట్లు నిధులు మంజూరు చేసినా జిల్లా అధికారుల నిర్లక్ష్యంతో అడుగు ముందుకు పడటం లేదన్నారు. పారిశ్రామిక ప్రాంత ప్రగతికి కార్మికుల ఆరోగ్య భద్రత అత్యంత కీలకమనీ, ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం జరిగితే వేలాది మంది కార్మికులు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. తక్షణమే రామగుండంలో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి పునాది వేయాలని కలెక్టర్‌ను కోరారు.

## పెట్టుబడుల కోసం లైజన్ అధికారుల నియామకం

### వివిధ దేశాలకు ప్రతినిధులుగా నలుగురికి బాధ్యతలు

### ఉత్తర్వులు జారీచేసిన ఏపి ప్రభుత్వం

**అమరావతి**

ఏపీ ప్రభుత్వం కోసం లైజన్, స్పెషల్ రిప్రజెంటేటివ్‌ల నియమించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉత్తర అమెరికాలో పెట్టుబడుల కోసం ప్రిన్సిపల్ లైజన్‌గా సతీశ్ మండువని ప్రభుత్వం నియమించింది. పశ్చిమాసియా, ఇతర దేశాలకు ప్రత్యేక ప్రతినిధిగా రాధాకృష్ణ రావిని నియమించింది. యూరప్‌కు ప్రత్యేక ప్రతినిధిగా జయకుమార్ గుంటుపల్లి నియమించింది. ప్రపంచంలోని మిగిలిన దేశాలకు ప్రత్యేక ప్రతినిధిగా శ్రీనివాస్ పల్లపోతు నియమించింది. విదేశీ పెట్టుబడులు, అంతర్జాతీయ సమన్వయానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధులను నియమించింది. జీఓ ఆర్టీ నంబర్ –1333 ద్వారా ఈ నియామకాలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. విదేశీ పెట్టుబడుల ఆకర్షణ, అంతర్జాతీయ అనుసంధానంపై ఏపీ ప్రభుత్వం దృష్టి సారించింది.

## గిరిజన ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు

అమరావతి, గిరిజన ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గిరిజనులకు నాణ్యమైన భోజనం అందించాలన్నదే లక్ష్యమని అన్నారు. పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని వ్యాఖ్యానించారు. పట్టణ ప్రాంత స్థానిక సంస్థల్లో జీరో వేస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు. సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ నుంచి వివిధ అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.పురపాలక, పంచాయతీరాజ్, హోం, ఎక్సైజ్ తదితర శాఖల ద్వారా అందిస్తున్న ప్రభుత్వ సేవలపై ఈ సమావేశంలో సీఎం చర్చించారు. విశాఖపట్నం సముద్రం తీరంలో బోటు మునిగి మత్స్యకారులు గల్లంతైన ఘటనలో తక్షణ స్పందనగా ఏయే విభాగాలు ఎలా స్పందించాయన్నదే కీలకమని అన్నారు. ఏపీ అభివృద్ధిలో ప్రజాపాలనలో పొలిటికల్ మేనేజ్‌మెంట్ – బ్యూరోక్రటిక్ యాక్షన్ సమపాళ్లలో ఉండాలని దిశానిర్దేశం చేశారు. పబ్లిక్ గ్రీవెన్స్ సిస్టమ్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## తిరుమలకు కాలినడకన 116 ఏళ్ల వృద్ధురాలు

### విఐపి బ్రేక్ దర్శనం కల్పించిన అధికారులు

**తిరుమల**

శ్రీవారి దర్శనం కోసం కాలినడకన వచ్చిన 116 ఏళ్ల వృద్ధురాలు నవనీతమ్మకు టీటీడీ వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించింది. నవనీతమ్మతో పాటు ఆమె కుటుంబసభ్యులకు వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించారు. ఈ విషయాన్ని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఎక్స్ వేదికగా వెల్లడించారు. వందేళ్లు దాటిన వృద్ధురాలు శనివారం నాడు అలిపిరి నడక మార్గంలో తిరుమలకు వచ్చారు. దీనికి సంబంధించిన వీడియోను కొంతమంది సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. అయితే ఆ వృద్ధురాలిది కర్ణాటక అని మొదట ప్రచారం జరిగింది. ఇది చూసిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వృద్ధురాలి వివరాలు తెలిస్తే టీటీడీ ఆఫీసులో సంప్రదించాలని ఎక్స్‌లో పోస్టు కోరారు. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ సిబ్బంది ఆమె వివరాలను సేకరించారు. వృద్ధురాలిని తమిళనాడుకు చెందిన నవనీతమ్మగా గుర్తించి, టీటీడీ చైర్మన్‌కు సమాచారం అందించారు. వృద్ధురాలి వివరాలను తెలుసుకున్న బీఆర్ నాయుడు ఆమెతో పాటు కుటుంబసభ్యులకు వీఐపీ బ్రేక్ దర్శనం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం టీటీడీ అధికారులు వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించారు. రంగనాయకుల మండపంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర వేదపండితులతో వేదాశీర్వచనం చేయించి, పట్టువస్త్రం కప్పి, తీర్థప్రసాదాలు అందజేశారు. నవనీతమ్మకు నమస్కరించి ఆశీర్వాదం కూడా తీసుకున్నారు. దీనిపై బీఆర్ నాయుడు మరోసారి స్పందిస్తూ.. నవనీతమ్మను గుర్తించడంలో తమవంతు సహకారం అందించిన సోషల్‌మీడియా మిత్రులందరికీ, అలాగే టీటీడీ విజిలెన్స్ అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఒక భక్తురాలి జీవితకాల కోరిక నెరవేర్చిన ఈ సందర్భంగా తమ అందరికీ ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని కలిగించిందని పేర్కొన్నారు.

## దలైలామా దీర్ఘాయుష్షుతో జీవించాలి

**అమరావతి,**

టిబెట్‌కు చెందిన బౌద్ధ మత గురువు దలైలామా పుట్టిన రోజు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. దలైలామాకు సంపూర్ణ ఆరోగ్యం, ఆనందం, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్ట్ చేశారు. ప్రపంచ శాంతి, మానవ హక్కుల కోసం దలైలామా కృషి ప్రశంసనీయమని కొనియాడారు. 'శాంతి, కరుణ, మానవత్వానికి దలైలామా ప్రతీక. దశాబ్దాలుగా ప్రపంచాన్ని ప్రేరేపిస్తున్న మహోన్నతుడు దలైలామా. దయ, జ్ఞానం, అహింసను ఆచరించాలని దలైలామా సందేశం ఇచ్చారు. ప్రపంచ శాంతి, మానవ హక్కుల కోసం దలైలామా కృషి ప్రశంసనీయం. దలైలామాకు సంపూర్ణ ఆరోగ్యం, ఆనందం, దీర్ఘాయుష్షు కలగాలి. శాంతి, కరుణ వ్యాప్తి చేసే దలైలామా సేవలు చిరస్మరణీయం. దలైలామా తన మహోన్నత సేవలను మరింత కాలం కొనసాగించాలి' అని ఆకాంక్షిస్తూ ఎక్స్‌లో సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు. స్వాతంత్య్ర సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల పోరాట యోధుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'సామాజిక న్యాయ సాధనకు, బడుగు బలహీన వర్గాల సాధికారతకు, సమాన అవకాశాలు కలిగిన సమసమాజ నిర్మాణానికి జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్. దేశ వ్యవసాయ రంగంలో హరిత విప్లవానికి బలమైన పునాది వేసి, ఆహార భద్రత సాధనలో విశిష్ట పాత్ర పోషించిన దూరదృష్టి గల నాయకుడు.

## పోలవరం సముద్ర తీరంలో మత్స్యకారుల గల్లంతు

### నేవీ, కోస్ట్ గార్డు అధికారులతో మంత్రి అచ్చన్న సమీక్ష

**అమరావతి,**

అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం మండలం రేవు పోలవరం సముద్ర తీరంలో పడవ బోల్తా ఘటనలో మత్స్యకారుల గల్లంతుపై మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష నిర్వహించారు. సోమవారం గల్లంతైన మత్స్యకారుల గాలింపు చర్యలపై నేవీ, కోస్ట్ గార్డు అధికారులతో సమావేశమై చర్చించారు. గాలింపు చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గల్లంతైన మత్స్యకారులు క్షేమంగా తిరిగి వచ్చేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రెండో రోజూ ప్రత్యేక నౌక, రెస్క్యూ బోటు, హెలికాప్టర్‌తో నేవీ, కోస్ట్ గార్డు సంయుక్త గాలింపు కొనసాగుతోందని మంత్రికి అధికారులు తెలిపారు. కారి చిన్న ఇచ్చిన సమాచారం ఆధారంగా మిగిలిన ఆరుగురు మత్స్యకారుల కోసం గాలింపు కొనసాగిస్తున్నామన్నారు. కారి చిన్నను విశాఖ ఫిషింగ్ హార్బర్‌కు కోస్ట్ గార్డు తీసుకురానుంది. గల్లంతైన వారిలో కారి గంగయ్య, అమర అప్పలరాజు, కారి సితోడు, మేడ చిన అమ్మోరు, కారి చిన్నయ్య, రాగుతూ బండియ్యలు ఉన్నారు.

## పెట్టుబుడల కోసం పలువురితో వరుస భేటీలు

**అమరావతి,**

దక్షిణ కొరియా పర్యటనలో ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ బిజీబిజీగా ఉన్నారు. ఏపీలో పెట్టుబడులే లక్ష్యంగా ప్రముఖ పారిశ్రామికవేత్తలతో వరుసగా భేటీ అయి చర్చలు జరుపుతున్నారు. ఇందులో భాగంగా షూఆల్స్ ఛైర్మన్ లీ చియాంగ్–గెన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలో షూఆల్స్ పాదరక్షల యూనిట్ పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో ఆర్ అండ్ డీ, ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని షూఆల్స్‌కు మంత్రి ఆహ్వానం పలికారు. ఏపీని రిటైల్, డిస్ట్రిబ్యూషన్ హబ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మంత్రి లోకేశ్ విజ్ఞప్తిపై షూఆల్స్ ఛైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ.. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామన్నారు. ఏపీలో రూ.300 కోట్లతో షూఆల్స్ యూనిట్ ఏర్పాటు కానుంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి లభించనుంది. సోలమ్ గ్రూప్ గ్లోబల్ ఆపరేషన్స్ ఆఫీసర్ జీగాబ్ హాతో మంత్రి భేటీ అయ్యారు. శ్రీసిటీలో సోలమ్ యూనిట్ నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీసిటీలో ఎలక్ట్రానిక్ షెల్ఫ్ లేబుల్స్ తయారీ విస్తరణకు మంత్రి ఆహ్వానించారు. శ్రీసిటీ ఎ÷–లాంట్ పనులు వేగవంతం చేస్తామని సోలమ్ సంస్థ పేర్కొంది. రూ.338 కోట్లతో శ్రీసిటీలో సోలమ్ ఈవీ ఛార్జర్ యూనిట్ నిర్మాణం జరగనుంది. ఆపై సాఫ్ట్–ఈపీఐ సీఈవో సుంగ్ మిన్ హ్యోంగ్, సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ ఇన్–సుంగ్ చోతో మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో మైక్రో ఎల్ఈడీ డిస్‌ప్లే మెటీరియల్ హబ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. తిరుపతి ఐఐటీ సహకారంతో అడ్వాన్స్‌డ్ ఎపిటాక్సీ సెంటర్‌కు ఆహ్వానం పలికారు. ఏటా 500 మంది టెక్నీషియన్లకు శిక్షణ ఇచ్చే అకాడమీ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఈ సందర్భంగా సాఫ్ట్–ఈపీఐ సీఈవో తెలిపారు. కొరియా పర్యటనలో పెట్టుబడుల ఆకర్షణపైనా మంత్రి లోకేశ్ దృష్టి సారించారు.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాజేష్

# మహారాష్ట్రను ముంచెత్తుతున్న వానలు

## సంపాదకీయం...

## భాషా విధానంలో సౌలభ్యమే కీలకం

భారత కొత్త విద్యా వ్యవస్థకు మూలస్తంభాల్లో ఒకటిగా బహుభాషా విధానాన్ని జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) 2020 ప్రతిపాదించింది. ఈ లక్ష్యాన్ని వ్యతిరేకించే వారు చాలా తక్కువే. ప్రపంచవ్యాప్తంగా జరిగిన అనేక అధ్యయనాలు బహుభాషల అభ్యాసం పిల్లల్లో మేధో వికాసాన్ని పెంపొందించడమే కాకుండా, సాంస్కృతిక అవగాహనను, పరస్పర సంభాషణ నైపుణ్యాలను కూడా మెరుగుపరుస్తుందని స్పష్టం చేశాయి. భారత రాజ్యాంగం సైతం దేశ భాషా వైవిధ్యాన్ని గౌరవిస్తూ గుర్తింపు ఇచ్చింది. అయితే ప్రస్తుతం వివాదం బహుభాషా విధానంపై కాదు. ప్రపంచంలోనే అత్యంత సంక్లిష్టమైన భాషా వైవిధ్యం కలిగిన భారతదేశంలో ఆ విధానాన్ని ఎలా ఊహిస్తున్నారు? ఎలా అమలు చేస్తున్నారు? అన్న అంశంపైనే చర్చ కొనసాగుతోంది. 202627 విద్యా సంవత్సరం నుంచి మూడు భాషల విధానాన్ని అమలు చేస్తూ సిబిఎస్ఇ ఇటీవల జారీ చేసిన మార్గదర్శకాలు, అనంతరం విదేశీ భాషలు అభ్యసిస్తున్న విద్యార్థులకు కొన్ని సడలింపులు ప్రకటించినప్పటికీ, కేంద్రం రూపొందించిన విధానానికి రాష్ట్రాల వాస్తవ పరిస్థితులకు మధ్య ఉన్న అంతరాన్ని మరోసారి వెలుగులోకి తెచ్చాయి. ప్రస్తుత చర్చలోని ప్రధాన లోపం ఏమిటంటే, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దాదాపు ఒకే తరహా భాషా పరిస్థితులు ఉన్నాయనే భావన. కానీ వాస్తవం ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో పిల్లలు హిందీ లేదా దానికి దగ్గరగా ఉండే భాషనే మాతృభాషగా నేర్చుకుంటారు. పాఠశాలలో కూడా హిందీ చదువుతూ, రెండో భాషగా ఇంగ్లీష్‌ను అభ్యసిస్తారు. అలాంటి పరిస్థితుల్లో మరో భారతీయ భాషను నేర్చుకోవడం పెద్ద భారంగా అనిపించకపోవచ్చు. కానీ ఈశాన్య రాష్ట్రాలు, దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాల్లో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఈశాన్య భారతదేశం కేవలం బహుభాషా ప్రాంతం మాత్రమే కాదు. అక్కడ టిబెటో- బర్మన్, ఆస్ట్రో ఏషియాటిక్, ఇండో- ఆర్యన్ భాషా కుటుంబాలకు చెందిన వందలాది భాషలు, మాండలికాలు కలిసి ఒక విశిష్ట భాషా ప్రపంచాన్ని నిర్మించాయి. అనేక ప్రాంతాల్లో ప్రజలు ఇంట్లో ఒక భాష, మార్కెట్‌లో మరో భాష, పాఠశాలలో ఇంకో భాష మాట్లాడటం సాధారణ విషయం. ఉదాహరణకు, నాగాలాండ్‌లోని ఒక చిన్నారి ఇంట్లో ఆవో, అంగామి, సూమి, లోథా లేదా కొన్యాక్ భాషల్లో ఏదో ఒకటి మాట్లాడుతుండవచ్చు. పాఠశాలలో మాత్రం ఇంగ్లీష్‌లో విద్యను అభ్యసిస్తాడు. అలాగే వివిధ వర్గాల మధ్య సంభాషణ కోసం నాగామీస్ అనే అనుసంధాన భాషను ఉపయోగిస్తాడు. మిజోరంలో విద్యార్థులు మిజో భాష మాట్లాడినా, విద్య మాత్రం ఇంగ్లీష్ మాధ్యమంలోనే సాగుతుంది. మేఘాలయలో ఖాసీ, గారో, ప్నార్ భాషలు వేర్వేరు ప్రాంతాల్లో ప్రాధాన్యం కలిగి ఉన్నాయి. త్రిపురలో బెంగాలీ, కొక్‌బొరోక్‌తో పాటు అనేక గిరిజన భాషలు వినియోగంలో ఉన్నాయి. అరుణాచల్‌ప్రదేశ్‌లో డజన్ల కొద్దీ స్వదేశీ భాషలు ఉన్నాయి. వాటిలో చాలావరకు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. మరోవైపు అసోంలో అస్సామీ, బోడో, బెంగాలీ, కార్బీ, మిసింగ్, రాభా, డిమాసా, డియోరి, టివా భాషలతోపాటు వివిధ టీతోటల కార్మిక వర్గాల భాషలు కూడా సహజీవనం చేస్తున్నాయి. దీంతో అక్కడి భాషా పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. దక్షిణ భారతదేశం కూడా ఉత్తరాదికి భిన్నమైన ప్రత్యేక భాషా వాస్తవాలను కలిగి ఉంది. దశాబ్దాలుగా తమిళనాడు తమిళం, ఇంగ్లీష్‌లతో కూడిన ద్విభాషా విధానాన్నే అనుసరిస్తోంది. మరో భారతీయ భాషను తప్పనిసరి చేయడం భాషా కేంద్రీకరణకు దారితీస్తుందని ఆ రాష్ట్రం వాదిస్తోంది. కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సుసంపన్నమైన సాహిత్య వారసత్వంతోపాటు బలమైన భాషా గుర్తింపు ఉంది.

## 200 మిమీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదు



ముంబై, జూలై 7, (అర్జున్ సమాచారం ప్రతినిధి)

మహారాష్ట్ర వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు ఉగ్రరూపం దాల్చాయి. గత 48 గంటలుగా కురుస్తున్న అసాధారణ భారీ వర్షాలకు ఆర్థిక రాజధాని ముంబైతో పాటు సాంస్కృతిక రాజధాని పుణె నగరం పూర్తిగా స్తంభించిపోయాయి. ముఖ్యంగా పుణె జిల్లాలోని పశ్చిమ కనుమలు పరిధిలో మేఘమథనం జరుగుతోంది. ఘాట్ సెక్షన్లలోని పలు వాతావరణ కేంద్రాల్లో ఇప్పటికే 200 మిమీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదు కాగా, పుణె నగర పరిసర ప్రాంతాల్లో సగటున 100 మిమీ మార్కును దాటేసింది. ఈ జలప్రళయం కారణంగా ఇటు పుణె, అటు ముంబై, కొంకణ్ రీజియన్‌లలో జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది. భారత వాతావరణ శాఖ ముంబై, ఠాణే, పాల్ఘర్, రాయ్‌గఢ్ జిల్లాలకు అత్యంత ప్రమాదకరమైన రెడ్ అలర్ట్ జారీ చేసింది.

ఈ భారీ వర్షాల ధాటికి ముంబై-పుణె నగరాల మధ్య రవాణా వ్యవస్థ పూర్తిగా పడకేసింది.



నిరంతరాయంగా కురుస్తున్న వానలకు ముంబై-పుణె ఎక్స్‌ప్రెస్‌వే లోని ఖోపోలి-కుస్గావ్ మిస్సింగ్ లింక్ సొరంగం సమీపంలో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. టన్నుల కొద్దీ రాళ్లు, మట్టి రోడ్డుపైకి దూసుకురావడంతో ఎక్స్‌ప్రెస్‌వేతో పాటు పాత ముంబై-పుణె హైవేపై కూడా రాత్రీపగలు ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేశారు. ముంబై డివిజన్ పరిధిలోని థాకూర్వాడి - మంకీ హిల్ సెక్షన్ల మధ్య రైల్వే ట్రాక్‌లపై కూడా కొండరాళ్లు పడటంతో ముంబై-పుణె మధ్య నడిచే ఇంటర్‌సిటీ మరియు సుదూర ప్రాంతాల రైళ్లను రైల్వే శాఖ రద్దు చేసింది లేదా దారిమళ్లించింది. వర్షాల తీవ్రతను దృష్ట్యా ముంబై, పుణె, ఠాణే, నవీ ముంబై పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలకు విద్యాశాఖ తక్షణ సెలవు ప్రకటించింది. ప్రైవేట్ ఆఫీసుల ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని విపత్తు నిర్వహణ శాఖ సూచించింది. రహదారులపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. పుణె జిల్లాలోని మావల్ తహసీల్ పరిధిలో ఒక ఇల్లు కొండచరియల కింద నలిగిపోగా, ఇంద్రాయణి నది ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో ఆలంది మున్సిపల్ కౌన్సిల్ నదిపై ఉన్న అన్ని వంతెనలను మూసివేసింది. పుణె-కోలాడ్ రోడ్డు ఒక విభాగంలో కుంగిపోవడంతో ఆ రూట్ క్లోజ్ అయింది. పర్యాటకుల భద్రత దృష్ట్యా ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన సింహగడ్ కోట ను రెండు రోజుల పాటు పూర్తిగా బంద్ చేశారు. పుణె శివార్లలో వరదల్లో చిక్కుకుపోయిన ఒక ప్రైవేట్ బస్సులోని 37 మంది ప్రయాణికులను ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు ప్రాణాలకు తెగించి సురక్షితంగా రక్షించాయి. ఇటు ముంబై నగరంలో పరిస్థితి మరింత దారుణంగా మారింది. విక్రోలి, కొలాబా, మాతుంగ వంటి లోతట్టు ప్రాంతాలు మోకాళ్లోతు నీటిలో మునిగిపోయాయి. పశ్చిమ రైల్వే పరిధిలోని వసాయ్ రోడ్ - విరార్ సెక్షన్లలో పట్టాలు పూర్తిగా నీట మునగడంతో 20 కి పైగా ఎక్స్‌ప్రెస్ రైళ్లు మధ్యలోనే నిలిచిపోయాయి. ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో రన్‌వే రక్షణ చర్యల దృష్ట్యా విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మహారాష్ట్ర అసెంబ్లీని సైతం వర్షాల కారణంగా ఒకరోజు వాయిదా వేయాల్సి వచ్చింది. గత 3-4 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్ష సంబంధిత ఘటనల్లో 13 మంది ప్రాణాలు కోల్పోయారని విపత్తు నిర్వహణ మంత్రి గిరీష్ మహాజన్ ప్రకటించారు.

అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట




## భారత్‌తో వన్డే సిరీస్‌కు ఇంగ్లాండ్ జట్టు ప్రకటన

భారత్‌తో జూలై 14 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డేల సిరీస్ కోసం ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు 16 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. హ్యారీ బ్రూక్ సారథ్యంలోని ఈ జట్టులో జేమ్స్ కోల్స్‌కు తొలిసారి చోటు దక్కగా.. జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్, అట్కిన్సన్, సాకిబ్ మహమూద్‌లు తిరిగి వచ్చారు. వన్డే ప్రపంచకప్ 2027 సన్నద్ధతలో భాగంగా రోహిత్, కోహ్లీ, బుమ్రా వంటి సీనియర్లతో బరిలోకి దిగుతున్న టీమిండియాకు ఈ సిరీస్ అత్యంత కీలకం కానుంది. ఈ నెలలో భారత్‌తో స్వదేశంలో జరగనున్న మూడు వన్డేల సిరీస్ ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు 16 మంది సభ్యులతో కూడిన జట్టును శుక్రవారం (జులై 3, 2026) ప్రకటించింది. ససెక్స్ ఆల్‌రౌండర్ జేమ్స్ కోల్స్‌కు తొలిసారిగా వన్డే జట్టులో చోటు దక్కింది. వన్డేలలో ఇంకా అరంగేట్రం చేయని ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్, గత ఏడాది నవంబర్‌లో చివరిసారిగా ఈ ఫార్మాట్‌లో ఆడిన జోఫ్రా ఆర్చర్‌లకు కూడా జట్టులో స్థానం లభించింది. ఈ ఏడాది ఆరంభంలో జరిగిన శ్రీలంక పర్యటనకు దూరమైన పేసర్లు గస్ అట్కిన్సన్, సాకిబ్ మహమూద్ తిరిగి జట్టులోకి వచ్చారు. హ్యారీ బ్రూక్ సారథ్యంలో ఇంగ్లాండ్ జట్టు భారత్‌తో తలపడనుంది. జనవరి-ఫిబ్రవరిలో శ్రీలంకలో పర్యటించిన 15 మంది సభ్యుల జట్టుతో పోలిస్తే, ఇంగ్లాండ్ 4 మార్పులు చేసింది. బ్రైడన్ కార్స్, జాక్ క్రాలీ, జేమీ ఓవర్టన్, ల్యూక్ వుడ్ స్థానంలో జోఫ్రా ఆర్చర్, అట్కిన్సన్, మహమూద్, కోల్స్ జట్టులోకి వచ్చారు. మరోవైపు టీమిండియా కూడా బలమైన జట్టును బరిలోకి దింపుతోంది. సీనియర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ సిరీస్‌లో ఆడనున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఈ సిరీస్ ద్వారా వన్డేల్లోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. దక్షిణాఫ్రికాలో జరగనున్న వన్డే ప్రపంచకప్ 2027 కోసం ఇప్పటికే సన్నద్ధత ప్రారంభించిన భారత్.. ఈ సిరీస్‌ను అందుకోసం సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని భావిస్తోంది.

## వైభవ్ ఇంకా వెయిట్ చేయించడం ఎందుకు?

ప్రపంచ క్రికెట్‌లో ప్రస్తుతం టీమిండియా యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ హాట్ టాపిక్‌గా మారిపోయాడు. ఐపీఎల్ 2026లో పరుగుల వరద పారించి.. హేమాహేమీ ప్లేయర్లను సైతం వెనక్కి నెట్టి ఆరెంజ్ క్యాప్ దక్కించుకున్న ఈ బుడ్డోడు.. ఇటీవల ముక్కోణపు సిరీస్‌లోనూ సత్తాచాటాడు. ఇదే జోరులో టీమిండియా టీ20 జట్టు నుంచి పిలుపు అందుకున్నాడు. అయితే జట్టులో చోటు దక్కించుకున్నప్పటికీ.. అతడికి ప్లేయింగ్ లెవెన్‌లో ఆడే అవకాశం రావట్లేదు. ఇటీవల ఐర్లాండ్‌తో ముగిసిన రెండు టీ20లు, ఇంగ్లాండ్‌తో తొలి టీ20లోనూ అతడు బెంచ్‌పైనే కూర్చున్నాడు. ఇదే విషయంపై సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ మాట్లాడాడు. ముఖ్యంగా అందరు ఆటగాళ్ల మాదిరిగానే అరంగేట్రం విషయంలో వైభవ్ సూర్యవంశీ కూడా వెయిట్ చేయాల్సి ఉంటుందని ఇటీవల టీమిండియా అసిస్టెంట్ కోచ్ దస్కటే చేసిన వ్యాఖ్యలను డివిలియర్స్ వ్యతిరేకించాడు. ప్రస్తుతం అతడి ప్రదర్శన చూశాక.. ఇంకా వెయిట్ చేయించడం ఎందుకని ప్రశ్నించాడు. "వైభవ్ సూర్యవంశీని ఎప్పుడు భారత తుది జట్టులోకి తీసుకుంటారు? ఐర్లాండ్‌తో సిరీస్ అతడికి మంచి అవకాశంగా ఉండేది. కానీ అతడిని ఆ సిరీస్‌లో ఆడించలేదు. ఇది దురదృష్టకరం. సూర్యవంశీ కూడా ఇతర ఆటగాళ్ల మాదిరిగానే అరంగేట్ర ప్రక్రియను అనుసరించాల్సిందేనన్న భారత కోచ్‌తో నేను విభేదిస్తున్నాను. ఐపీఎల్‌లో అతడి ఆటను చూశాక.. ఇంకా అతడిని వెయిట్ చేయించడం ఎందుకు? వైభవ్‌ను ఐర్లాండ్‌పై ఆడిస్తే బాగుండేది. కాస్త అనుభవం కూడా వచ్చేది కదా" అని ఏబీ డివిలియర్స్ వ్యాఖ్యానించాడు. మరోవైపు టీమిండియా ఓపెనర్ సంజూ శాంసన్ ఇటీవల దారుణంగా విఫలం అవుతున్నాడు. ఐర్లాండ్‌తో 2 మ్యాచ్‌లు, ఇంగ్లాండ్‌తో తొలి టీ20లో సింగిల్ డిజిట్‌కే పెవిలియన్ చేరిపోయాడు. దీంతో అతడి ప్లేసులో వైభవ్‌కు రెండో టీ20లో చోటు ఇవ్వాలనే డిమాండ్‌లు పెరిగిపోయాయి. అయితే మరికొందరు మాత్రం.. సీనియర్లను తప్పించి కుర్రాడిని ఇప్పుడే ఆడించొద్దని సూచిస్తున్నారు. మరి రెండో టీ20లో అతడికి చోటు ఉంటుందా.. మరోసారి బెంచ్‌కే పరిమితం కావాల్సి వస్తుందా? అనేది తేలాల్సి ఉంది.



## మరోసారి సెమీస్‌లో ఓడిన సౌతాఫ్రికా

దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టుకు ఐసీసీ టోర్నీల్లో అస్సలు కలిసిరావడం లేదు. పురుషులతో పాటు మహిళల జట్లను కూడా దురదృష్టం వెంటాడుతోంది. లీగ్ స్టేజ్‌లో అదరగొట్టడం, తీరా నాకౌట్‌కు వచ్చాక తేలిపోవడం ఆ జట్టుకు పరిపాటిగా మారిపోయింది. గత కొన్నేళ్లుగా ఆ జట్టు పరిస్థితి ఇలానే ఉంది. అందుకే ఆ జట్టుకు 'ఛోకర్స్' అనే ముద్ర పడింది. ప్రస్తుతం జరుగుతున్న మహిళల టీ20 ప్రపంచకప్ 2026లోనూ సౌతాఫ్రికా అలాంటి ప్రదర్శనే చేసింది. లీగ్ స్టేజ్‌లో భారత్‌ను ఓడించి.. సెమీస్ చేరిన ఆ జట్టు.. తీరా సెమీఫైనల్‌లో తడబడింది. ఇంగ్లాండ్ చేతిలో ఓడిపోయి టోర్నీ నుంచి మరోసారి నిరాశగా వెనుదిరిగింది. ఐసీసీ ప్రపంచకప్‌ను ముద్దాడాలనే దక్షిణాఫ్రికా మహిళల జట్టు కల 1997 నుంచి నేటికీ కలగానే మిగిలిపోయింది. గత మూడు దశాబ్దాలుగా ఆ జట్టు ఎన్నోసార్లు టైటిల్ గెలిచే అవకాశానికి అత్యంత సమీపంలోకి వచ్చింది. కానీ చివర్లో ఒత్తిడిని అధిగమించలేక ప్రతిసారీ గుండెకోతనే మిగుల్చుకుంటోంది.



# కార్మికుల పక్షాన పోరాటం చేస్తా: బీజేపీ కార్మిక విభాగం రాష్ట్ర జాయింట్ కన్వీనర్ బద్రి దేవేందర్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 08:



కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేయడమే తన ప్రధాన లక్ష్యమని భారతీయ జనతా పార్టీ కార్మిక విభాగం తెలంగాణ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ బద్రి దేవేందర్ అన్నారు.మంగళవారం మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర జాయింట్ కన్వీనర్ బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. రామచంద్రరావు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, పార్టీ రాష్ట్ర నాయకుడు అందే శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు సంజీవ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, దాని పరిష్కారం కోసం పోరాడడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ఉద్యమాలకు తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కార్మికులకు న్యాయమైన హక్కులు, సంక్షేమం కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు.రానున్న రోజుల్లో బీజేపీని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్న ఆయన, ప్రతి కార్మికుడికి న్యాయం జరిగేలా అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. గతంలో పెద్దపల్లి జిల్లా భారతీయ యువ మోర్చా అధ్యక్షుడిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశానని, ప్రస్తుతం అప్పగించిన బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.ఏ కార్మికుడికి అన్యాయం జరిగినా వారి తరఫున పోరాడి న్యాయం జరిగే వరకు తన వంతు కృషి కొనసాగిస్తానని బద్రి దేవేందర్ పటేల్ స్పష్టం చేశారు.

# వేధింపులు సహించవద్దు.. షీ టీమ్స్ ను ఆశ్రయించండి

మహిళలు, బాలికలు సమాజంలో ఎదురయ్యే వేధింపులను సహించకుండా, షీ టీమ్స్ ను ఆశ్రయించాలని జిల్లా షీ టీమ్ సిబ్బంది సూచించారు. పట్టణంలోని పిఎంశ్రీ ప్రభుత్వ ఆదర్శ (మోడల్) ఉన్నత పాఠశాలలో మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ పర్యవేక్షణలో, జిల్లా షీ టీమ్ ఎస్ఐ హైమ ఆధ్వర్యంలో మహిళా భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ సిబ్బంది మహిళల కోసం అమలు చేస్తున్న భద్రతా చర్యలు, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలు, మానవ అక్రమరవాణా, ట్రాఫిక్ నియమాలు, టి-సేఫ్ యాప్, షీ టీమ్స్ సేవల గురించి సమగ్రంగా వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచిస్తూ, హెల్ప్‌లైన్ నెంబర్లు డయల్ 100, రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల జిల్లా షీ టీమ్ నంబర్ 8712659385 లకు సమాచారం అందించాలని తెలియజేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పటిష్ట చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మహిళలు ఎటువంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ సిబ్బంది, కానిస్టేబుళ్లు శ్రవణ్, వనిత, శ్రీలత, పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్-12 పోస్టర్ల ఆవిష్కరణ

**బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు: ఎస్పీ డి. జానకి**

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు బాలల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమ పోస్టర్లను జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జూలై 1 నుంచి 31 వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి 18 ఏళ్లలోపు బాలబాలికలను బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, బలవంతపు భిక్షాటన, గృహ పనులు, ఇతర ప్రమాదకర పనుల నుంచి రక్షించి తిరిగి విద్యాసంస్థల్లో చేర్పించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టవిరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి చిన్నారికి విద్య హక్కు కల్పించడం సమాజం బాధ్యత అని పేర్కొన్నారు. బాల కార్మికులు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే పోలీసు శాఖ, చైల్డ్‌లైన్ లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆపరేషన్ ముస్కాన్ విజయవంతానికి సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బీ. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ రమణ రెడ్డి, సీడబ్ల్యూసీ చైర్మన్ నయీముద్దీన్, కార్మిక శాఖ, మహిళా-శిశు సంక్షేమ శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భూత్పూర్ పీహెచ్‌సీలో ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సు

మానసిక అనారోగ్యం, మేధోపరమైన వైకల్యాలు కలిగిన వ్యక్తుల హక్కులు, వారికి అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవలపై అవగాహన కల్పించేందుకు భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ (టీఎస్ఎల్ఎస్ఏ) ఆదేశాల మేరకు జూలై నెల కార్యాచరణలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. 'నాల్సా--2024 (మానసిక అనారోగ్యం, మేధోపరమైన వైకల్యాలు కలిగిన వ్యక్తులకు న్యాయ సేవలు)' పథకంపై ప్రజలకు, వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి. ఇందిర మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మానసిక ఆరోగ్య సమస్యలు, మేధోపరమైన వైకల్యాలు ఉన్న వ్యక్తుల హక్కుల పరిరక్షణకు న్యాయ సేవలు కీలకమని వివరించారు. కార్యక్రమంలో భూత్పూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్ రబ్, ఎకో క్లబ్ డైరెక్టర్ జి. చంద్రశేఖర్, వైద్యులు డాక్టర్ రాధిక, డాక్టర్ రమణి, పీహెచ్ఎన్ బి. యాదమ్మ, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. న్యాయ అవగాహన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని సమాజంలో న్యాయ చైతన్యం పెంపొందించాలని అధికారులు పిలుపునిచ్చారు.




# సైబర్ నేరాల అరికట్టడమే లక్ష్యం

## పోలీసులకు ప్రత్యేక శిక్షణ




: సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించడంలో పోలీసుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సైబర్ వారియర్స్ ప్రత్యక్షంగా పాల్గొనగా, జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, సిబ్బంది వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణలో సైబర్ నేరాల దర్యాప్తు, ఎన్‌సీఆర్‌పీ (చీజ్రా) ఫిర్యాదుల పరిష్కారం, ఆన్‌లైన్ ఆర్థిక మోసాల్లో పోయిన నగదు రికవరీ, గ్రీవెన్స్ రెడ్రెసల్, మనీ రెస్టోరేషన్, సమన్వయ పోర్టల్ వినియోగం తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. అర్హత ఉన్న ఫిర్యాదుల్లో ఆలస్యం చేయకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి పోలీసు అధికారి అప్రమత్తంగా ఉండాలని, బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఆన్‌లైన్‌లో పెట్టుబడులు, ట్రేడింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, కేవైసీ అప్‌డేట్, ఓటీపీలు, బ్యాంకు వివరాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా లో ఫిర్యాదు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ శ్రావణ్ కుమార్, ఐటీ సెల్ ఎస్ఐ రవి, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి

**ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి**

**-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం బీర్‌పూర్ మండలంలోని చిన్న కొల్వాయి, తాళ్ల ధర్మారం, తుంగూరు గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్న గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలల్లోని వంట గదులు, ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని, పాఠశాలల్లో నిర్మిస్తున్న వంట గదులు అన్ని సౌకర్యాలతో పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అనంతరం సారంగాపూర్ మండలంలోని నాగపుగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటరు నమోదు అయ్యేలా విస్తృత అవగాహన కల్పించాలని, దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, ఈఈ (పీఆర్) లక్ష్మణరావు, మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, బి.ఎల్.వో లు, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసులకు సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్

**మహిళా పోలీసుల ఆరోగ్య రక్షణకు జిల్లా పోలీసుల ప్రత్యేక చొరవ**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళా పోలీసు సిబ్బందికి సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ




అశోక్ కుమార్ పాల్గొని వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు..జగిత్యాల పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మహిళా పోలీసు అధికారులకు, సిబ్బందికి సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమంతో పాటు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మహిళా పోలీసుల ఆరోగ్యమే విధి నిర్వహణకు, కుటుంబ సంక్షేమానికి బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు. పోలీసు విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని, కుటుంబ బాధ్యతలతో పాటు మహిళా సిబ్బంది ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. సర్వైకల్ క్యాన్సర్ మహిళల్లో ఎక్కువగా కనిపించే వ్యాధులలో ఒకటని, హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా వ్యాధిని నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా. గుడూరి హేమంత్, కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్.ఐ లు గీత, సుప్రియ వైద్య సిబ్బంది, మహిళా పోలీసు అధికారులు, మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, ఎరువులు, రసాయన మందులు విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ**

సిద్ధిపేట నియోజకవర్గంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే డీలర్లు, దుకాణదారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిద్ధిపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ హెచ్చరించారు.నేడు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి విత్తనాలు, ఎరువులు, రసాయన మందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, లైసెన్సులు, బిల్లులు, నిల్వలు, గడువు తేదీలు, ధరల జాబితాలు మరియు నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు నకిలీ లేదా నాణ్యతలేని విత్తనాలు,



ఎరువులు, పురుగుమందులు విక్రయించడం తీవ్రమైన నేరమని అన్నారు. ప్రతి విక్రయం తప్పనిసరిగా బిల్లుతోనే జరగాలని, ప్రభుత్వ నిబంధనలను ప్రతి వ్యాపారి కచ్చితంగా పాటించాలని సూచించారు.రైతులు కూడా కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, ఏవైనా అనుమానాలు లేదా అక్రమాలు కనిపిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.రైతుల ప్రయోజనాలను కాపాడడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, వ్యవసాయ రంగంలో పారదర్శకతకు భంగం కలిగించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అధికారి ఏ వో నరేష్,ఆత్మ కమిటీ డైరెక్టర్ లు అంజిరెడ్డి,జనార్దన్ ,సంతోష, శ్రీనివాస్ రెడ్డి,రాములు,అంజిరెడ్డి, అజ్మత్,నవీన్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాగుల కృష్ణ



నంగునూర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు గా రాగుల కృష్ణ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్ణాకర్ మరియ జిల్లా అధ్యక్షురాలు ఆంక్షయ రెడ్డి చేతుల మీదుగా కృష్ణ కి అందించారు.అనంతరం కర్ణాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల రాజ్యమేనని ప్రజలు దిమగా ఉండాలని,పార్టీకి మద్దత్తుగా దళితులని ఏకం చెయ్యాలని సూచించారు.కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే దళితులకు సరైన న్యాయం జరుగుతుంది.పార్టీ అభివృద్ధి కోసం దళిత సామజిక వాగ్రాన్ని ఏకం చేస్తానని,మరియు దళితుల సామజిక వర్గం కోసం పనిచేస్తానని హామీ ఇస్తున్నాను. నా మీద నమ్మకం ఉంచి మరోసారి నాకు ఈ పదవిని ఇచ్చిన జిల్లా అధ్యక్షులు కర్ణాకర్ కి,మరియుజిల్లా అధ్యక్షురాలు ఆంక్షయ రెడ్డి,ముత్యాల యాదగిరి కి మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప జిల్లా జిల్లా అధ్యక్షుడు రాగుల కనకయ్య లు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన....- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

నెలవారీ తనిఖీ షెడ్యూల్‌లో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం ఈవీఎం (ఈవీఎం ) గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఈవీఎంల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ, ప్రవేశ నియంత్రణ చర్యలను క్షుణ్ణంగాపరిశీలించారు. అలాగే గోదాం వద్ద అమలులో ఉన్న భద్రతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణను పర్యవేక్షించారు. ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా భారత ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగ అధికారులు, సంబంధిత సిబ్బంది, పాల్గొన్నారు.



## గుండెపోటుతో మంథని సింగిల్ విండో సీఈవో మామిడాల అశోక్ మృతి

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 07:



మంథని సింగిల్ విండో సీఈవో మామిడాల అశోక్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన ఆకస్మిక మరణవార్త తెలిసి కుటుంబ సభ్యులు, సహోద్యోగులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మామిడాల అశోక్ సేవలను పలువురు గుర్తు చేసుకుంటూ ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 07:

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాళేశ్వరం గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సుధీర్ కుమార్, పాలకవర్గ సభ్యులు, బీఆర్ఎస్‌కు చెందిన సుమారు 20 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారిని పార్టీలోకి ఆహ్వానించి అభినందించారు. అనంతరం సర్పంచ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి అని అన్నారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్రంతో పాటు మంథని నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ, సన్నబియ్యం అందజేత, రహదారుల అభివృద్ధి, ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాల సృష్టి వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు.

## జనాభాకు అనుగుణంగా అంగన్వాడీ పోస్టుకు రిజర్వేషన్ కేటాయించాలి: బూర్ల రజిత

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 07:



ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామపంచాయతీ పరిధిలోని శుక్రవారంపేట అంగన్వాడీ కేంద్రానికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కేటాయించాలని మచ్చుపేట మాజీ వార్డు సభ్యురాలు బూర్ల రజిత ప్రభుత్వాన్ని కోరారు. ఆమె మాట్లాడుతూ శుక్రవారంపేట అంగన్వాడీ కార్యకర్త అనారోగ్య కారణాలతో రాజీనామా చేయడంతో ఖాళీ అయిన పోస్టుకు ప్రస్తుతం ఈడబ్ల్యూఎస్ (జుఔా) రిజర్వేషన్ కేటాయించారని తెలిపారు. అయితే శుక్రవారంపేట అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఓసీ వర్గానికి చెందిన వారు ఎవరూ లేరని పేర్కొన్నారు. గతంలో కూడా ఈ పోస్టును ఓసీ రిజర్వేషన్ కింద భర్తీ చేయడంతో మచ్చుపేట గ్రామానికి చెందిన వ్యక్తి అంగన్వాడీ కార్యకర్తగా పనిచేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కారణంగా శుక్రవారంపేటకు చెందిన అభ్యర్థులకు అవకాశం లేకుండా, మచ్చుపేట గ్రామానికి చెందిన వారికే అవకాశం దక్కే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారంపేట గ్రామానికి న్యాయం జరిగేలా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను రద్దు చేసి, స్థానిక జనాభా నిష్పత్తికి అనుగుణంగా బీసీ రిజర్వేషన్ కేటాయించి అంగన్వాడీ పోస్టును భర్తీ చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

## శుక్రవారంపల్లిలో హనుమాన్ ఆలయం వద్ద బోరుబావి ప్రారంభం

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 07:

ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శుక్రవారంపల్లి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామ సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య చర్యలు చేపట్టారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు హనుమాన్ ఆలయం సమీపంలో కొత్త బోరుబావిని ఏర్పాటు చేయించి మంగళవారం ప్రారంభించారు. బోరుబావిని సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్యతో పాటు ఉపసర్పంచ్ కారుకూరి సతీష్, వార్డు సభ్యురాలు మెంత్రి దుర్గమ్మ నరసయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు



తెలుపుతూ, కొత్త బోరుబావి ద్వారా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు గణనీయంగా ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంగుల మల్లయ్య, కురాకుల ఓదెలు, దుండ్ర మధుకర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వర్షాకాల వ్యాధుల నివారణే లక్ష్యం.. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక తనిఖీలు!

### ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచన - - ప్రతి ఇంటి చెత్తను వేర్వేరుగా సేకరించాలని ఆదేశం.



అర్జున్ సమాచారం జులై :07 మంచిర్యాల ప్రతినిధి:



జైపూర్ మండలంలోని గంగిపెల్లి, కుందారం, వేలాల గ్రామపంచాయతీలను జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వరరావు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ నమోదు ప్రక్రియను పరిశీలించి, నిర్ణయించిన గడువులోపు సర్వేను పూర్తి చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు. ఫారాలు నింపే సమయంలో గ్రామ ప్రజలకు ఎదురయ్యే సందేహాలను వెంటనే నివృత్తి చేసి, ప్రతి అర్హుడు సకాలంలో దరఖాస్తు సమర్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం గ్రామాల్లో చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశాలు అధికంగా ఉన్నందున ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో నూనె గుళికలు వేయాలని, దోమలు, ఈగలు పెరగకుండా జీవలార్వా మందు పిచికారీ చేయాలని, అన్ని కాలనీల్లో బ్లీచింగ్ పొడి చల్లాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. త్రాగునీటి ట్యాంకులను క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేసి, నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు వేడి చేసి చల్లార్చిన నీటినే త్రాగాలని అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోకుండా చర్యలు చేపట్టాలని, గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త, పారిశుద్ధ్య వ్యర్థాలు, ప్రమాదకర వ్యర్థాలను విడివిడిగా సేకరించి వర్గీకరణ కేంద్రానికి తరలించాలని సూచించారు. కంపోస్టు కేంద్రంలో వర్మీ కంపోస్టు ఎరువుల తయారీపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. గ్రామపంచాయతీ కార్యాలయ రికార్డులను తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి, ప్రతి నమోదు పుస్తకాన్ని ఎప్పటికప్పుడు నవీకరించి నిర్వహించాలని సూచించారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశాలను ప్రతి నెల క్రమం తప్పకుండా నిర్వహించి తీర్మానాలను నమోదు చేయాలని కార్యదర్శులకు ఆదేశించారు. ఈ పర్యటనలో మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, కుందారం సర్పంచ్ కె. వినోద, వేలాల సర్పంచ్ డేగ స్వప్న, కుందారం వార్డు సభ్యుడు ముదాం రమేష్, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, విష్ణువర్ధన్, గ్రామ పంచాయతీ అధికారి చంద్రమౌళి, క్షేత్రస్థాయి అధికారులు అంజలి, ఝాన్సీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మృతి ఘటనపై సీబీసీఐడీ విచారణకు బాధిత కుటుంబ సభ్యుల డిమాండ్




పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 07:

మంథని మండలం పోతారం గ్రామంలో గత ఏడాది ఆగస్టు 17న జునగరి నాగమ్మ అనే వృద్ధురాలి మృతి ఘటనపై సమగ్ర సీబీసీఐడీ విచారణ చేపట్టాలని బాధిత కుటుంబ సభ్యులు జునగరి మొండి, జునగరి రాజేశ్వరి, బోగిరి జయలక్ష్మి, బోగిరి పద్మ డిమాండ్ చేశారు. మంగళవారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఘటన జరిగినప్పటి నుంచి సంబంధిత అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ఘటన సమయంలో అనుమానితులు ఇంట్లోనే ఉన్నప్పటికీ వారిపై కేసు నమోదు చేయలేదని పేర్కొన్నారు. అప్పటి మంథని ఎస్ఐ తమపై ఒత్తిడి తెచ్చి, అనుమానితుల పేర్లు లేకుండా ఫిర్యాదు ఇవ్వాలని సూచించారని ఆరోపించారు. మృతురాలి మరణానికి సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు జరగలేదని, పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా సరైన స్పందన లభించలేదని వారు తెలిపారు. ఈ కేసులో నిజాలు బయటకు రాకుండా తమను బెదిరించారని, స్థానికంగా నిష్పక్షపాత విచారణ జరుగుతుందనే నమ్మకం తమకు లేదని పేర్కొన్నారు. నాగారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 242/ఎ/4లో ఉన్న ఎకరం భూమికి సంబంధించిన పట్టా పాస్‌బుక్ వివాదమే జునగరి నాగమ్మ మృతికి కారణమని తమ అనుమానమని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ అంశంపై స్వతంత్రంగా సీబీసీఐడీతో విచారణ జరిపించి వాస్తవాలను వెలికితీయాలని ప్రభుత్వాన్ని కోరారు. మానవ హక్కుల సంఘాన్ని కూడా ఆశ్రయించినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కరపత్రాలు ముద్రించి పంపిణీ చేయనున్నట్లు జునగరి మొండి తెలిపారు.

## ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతంతో రైతు మృతి.. ముత్తారంలో విషాదం

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 07:



ముత్తారం మండల కేంద్రానికి చెందిన రైతు మారం వెంకట్ రెడ్డి మంగళవారం ఉదయం విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానికుల కథనం ప్రకారం, గ్రామ సమీపంలోని వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫ్యూజ్ వైర్ సరిచేసే ప్రయత్నంలో 11 కేవీ విద్యుత్ సరఫరా ఉండటంతో ఆయనకు ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగిలింది. తీవ్రంగా గాయపడిన వెంకట్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మృతి చెందిన రైతు కుటుంబం వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తోందని గ్రామస్తులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించాలని, విద్యుత్ శాఖ సిబ్బంది కాకుండా ఎవరూ మరమ్మతుల పనులు చేపట్టరాదని స్థానికులు సూచించారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని తగిన ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం ఎప్పుడు? ఎన్నికల హామీలు ఏమయ్యాయి?: మొలుమూరి శ్రీనివాస్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 07: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ఎన్నికల సమయంలో ప్రధాన హామీలుగా ప్రకటించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై తగిన చర్యలు తీసుకోలేదని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ విమర్శించారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో శాశ్వత ఉద్యోగులతో సమానంగా శ్రమిస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికులు ఇప్పటికీ తక్కువ వేతనాలు, పరిమిత సంక్షేమ సౌకర్యాలతోనే పనిచేస్తున్నారని అన్నారు. కోల్ ఇండియా సంస్థల్లో అమలవుతున్న వేతనాల ప్రమాణాలకు అనుగుణంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయమైన వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వం, యాజమాన్యాన్ని కోరారు. సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులకు పూర్తి స్థాయిలో ఈఎస్ఐ వైద్య సౌకర్యాలు కల్పించాలని, వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య భద్రత అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కార్మికుల ఓట్ల కోసం హామీలు ఇచ్చి, అనంతరం వాటిని విస్మరించడం సరికాదని విమర్శించారు. కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం



తక్షణ చర్యలు చేపట్టాలని, ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల వెంకన్న, ఆరెపల్లి రాజన్న, పారంకుశ శ్రీనివాసాచారి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, గొంతుల సురేష్, మరుగు శ్రీకాంత్, సారయ్యతో పాటు అధిక సంఖ్యలో సింగరేణి సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

## యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మారుమూల కనకలక్ష్మి

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 07:

యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలకు సిద్ధమై ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి మారుమూల కనకలక్ష్మి సూచించారు. మంగళవారం కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పుస్తకాలు, రిజిస్టర్లను పరిశీలించి, గ్రంథాలయానికి ప్రతిరోజూ వచ్చే పాఠకుల సంఖ్య, అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రంథాలయం ఇరుకు గదిలో కొనసాగుతోందని, నూతన గ్రంథాలయ భవనం నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అందుబాటులో ఉన్న స్థలాన్ని గ్రంథాలయ భవనం నిర్మాణానికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మారుమూల కనకలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలకు యువత సిద్ధమవుతూ గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్న పోటీ పరీక్షల పుస్తకాలను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, వాటిని సద్వినియోగం చేసుకుంటే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ తనిఖీలో కమాన్‌పూర్ శాఖ గ్రంథాలయ ఇన్‌చార్జి మస్తాన్ బీ పాల్గొన్నారు.



PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక






# బాలయ్య-- కొరటాల మూవీపై భారీ హైప్..

టాలీవుడ్‌లో మోస్ట్ అవైటెడ్ కాంబినేషన్లలో ఒకటైన నందమూరి బాలకృష్ణ--కొరటాల శివ సినిమా రోజురోజుకూ అంచనాలను పెంచుతోంది. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు బలమైన సామాజిక సందేశాన్ని అందించే చిత్రాలకు పేరుగాంచిన కొరటాల శివ, మాస్ ఆడియన్స్‌ను ఆకట్టుకునే బాలకృష్ణతో తొలిసారి చేతులు కలపడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ ఆసక్తి నెలకొంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైన ఈ చిత్రానికి ప్రస్తుతం 'బీదీఖ112' అనే వర్కింగ్ టైటిల్‌తో చిత్రీకరణకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమాకు సంబంధించిన అత్యంత కీలకమైన షూటింగ్ షెడ్యూల్‌ను ఆగస్టు రెండో వారంలో ప్రారంభించేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు ఈ షెడ్యూల్‌లో ప్రధానంగా భారీ యాక్షన్ ఎపిసోడ్స్‌ను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. దాదాపు 20 రోజుల పాటు నిరవధికంగా ఈ ఫైట్ సీక్వెన్స్‌ల చిత్రీకరణ జరగనుందని ఇండస్ట్రీలో ప్రచారం సాగుతోంది. బాలకృష్ణ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా పవర్‌ఫుల్ యాక్షన్ బ్లాక్స్‌ను గ్రాండ్ స్కేల్‌లో తెరకెక్కించేలా ప్లాన్ చేసినట్లు సమాచారం. విజువల్‌గా కూడా ఈ ఎపిసోడ్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. కొరటాల శివ సినిమాల్లో హీరో పాత్రకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంటుంది. యాక్షన్‌తో పాటు భావోద్వేగాలు, సామాజిక బాధ్యతను ప్రతిబింబించే పాత్రలను ఆయన బలంగా ఆవిష్కరిస్తుంటారు. అదే తరహాలో ఈ సినిమాలో కూడా బాలకృష్ణ పాత్రను కొత్త కోణంలో చూపించనున్నట్లు టాక్ వినిపిస్తోంది.






# 'రాజు వెడ్స్ రాంబాయి' డైరెక్టర్ కొత్త సినిమా.. హీరోగా సుమంత్ ప్రభాస్?

ఒక్క సినిమాతోనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన యువ దర్శకుడు సాయిలు కాంపాటి తన రెండో చిత్రానికి సిద్ధమవుతున్నాడు. గ్రామీణ ప్రేమకథగా తెరకెక్కిన 'రాజు వెడ్స్ రాంబాయి' బాక్సాఫీస్ వద్ద మంచి హిట్‌గా నిలవడంతో సాయిలు పేరు ఇండస్ట్రీలో ఒక్కసారిగా మార్మోగింది. తెలంగాణ నేటివిటీ, సహజమైన పాత్రలు, భావోద్వేగాలతో కూడిన కథను తెరపై అందించిన ఆయనకు మంచి గుర్తింపు వచ్చింది. ఇప్పుడు తొలి విజయంతో జోష్‌లో ఉన్న ఈ దర్శకుడు తన రెండో సినిమాపై ఫోకస్ పెట్టాడు. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయని తెలుస్తుండగా, ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ఫిలింనగర్‌లో చక్కర్లు కొడుతోంది.తాజా సమాచారం ప్రకారం సాయిలు కాంపాటి తన రెండో చిత్రానికి 'బబ్లూ శబూ' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ టైటిల్ ఇప్పటికే ఇండస్ట్రీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సినిమా కథకు తగ్గట్టుగానే ఈ పేరును ఎంపిక చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రంలో యువ నటుడు సుమంత్ ప్రభాస్ హీరోగా నటించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. 'మెమ్ ఫేమస్' సినిమాతో నటుడిగా, రచయితగా మంచి గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్‌కు ఈ కథ నచ్చినట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, ఆయన పేరే ప్రస్తుతం ప్రధానంగా వినిపిస్తోంది.

# హృద్యమైన ప్రేమ కావ్యం

పాత్రికేయుడిగా కెరీర్ ప్రారంభించి నిర్మాతగా ఎదిగారు ఎస్‌కేఎన్. టాక్సీవాలా, బేబీ చిత్రాలు ఆయన అభిరుచికి తార్కాణాలు. దర్శకుడు సాయిరాజేష్‌తో కలిసి రవి నంబూరి దర్శకత్వంలో ఆయన నిర్మించిన తాజా చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ' ఈ నెల 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ వివరాలివి..చెన్నైలో నివసిస్తున్న తెలుగుజంట ప్రేమకథ ఇది. అందుకే ఈ సినిమాకు 'చెన్నై లవ్‌స్టోరీ' అని పేరు పెట్టాం. 'బేబీ' తర్వాత మేం చేస్తున్న ప్రేమకథ కావడంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అందుకే ఒక మంచి సినిమాతోనే ప్రేక్షకుల ముందుకు రావాలనే ఉద్దేశంతో ఏడాది సమయం తీసుకున్నాం. సాయిరాజేష్ కథ, కథనం ఈ సినిమాకు ప్రధాన బలం. ఇందులోని కథానాయకుడి పాత్రకు కిరణ్ అబ్బవరం వందశాతం న్యాయం చేశాడు.



# ఉవ్వెత్తున ఎగిసే ఉత్తుంగ తరంగం

అగ్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సమర్పణలో రూపొందుతున్న చిత్రం 'రోమాంచకం'. సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రం ద్వారా వేణుగోపాల్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మాత. సోమవారం ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు.'అణువు అణువును ఉగ్రూతలూపే ప్రణయ కల్లోలమే-రోమాంచకం, ఊహకే అందని ఉవ్వెత్తునెగిసే ఉత్తుంగ తరంగమే రోమాంచకం' అంటూ మెలోడియస్ ట్యూన్‌తో ఈ గ్లింప్స్ ఆకట్టుకునేలా ఉంది. వాసుకి వైభవ్ మ్యూజిక్, విజువల్స్ ఈ గ్లింప్స్‌లో ప్రధానాకర్షణగా నిలిచాయి. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలబోసిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఇదని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: వాసుకి వైభవ్, రచన-దర్శకత్వం: వేణుగోపాల్ రెడ్డి.





# ఇలాంటి యాక్షన్ రాలేదు!

'అందరూ 'టాక్సిక్' రిలీజ్ ఇన్నిసార్లు ఎందుకు వాయిదా పడిందనే విషయం గురించి మాట్లాడుతున్నారు. కానీ సినిమా కంటెంట్ ఎంత కొత్తగా ఉందో ఆలోచించడం లేదు. ఇలాంటి సినిమాలు ఎప్పుడొచ్చినా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిస్తాయి' అని చెప్పింది కథానాయిక హ్యూమా ఖురేషి. యశ్ హీరోగా నటిస్తున్న 'టాక్సిక్' సినిమాలో ఆమె ఓ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఆగస్ట్ 26న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ను కన్‌ఫర్మ్ చేసుకుంది. ఈ సందర్భంగా ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో హ్యూమా ఖురేషి సినిమా విశేషాలను పంచుకుంది.ఈ చిత్రంలోని కొన్ని భాగాలను మాత్రమే తాను చూశానని, భారతీయ సినిమాలో ఈ స్థాయిలో యాక్షన్‌ను ఇప్పటివరకూ చూడలేదని ఆమె చెప్పింది. 'ఇలాంటి సినిమాలు ఎప్పుడు రిలీజైనా సంచలనం సృష్టించడం ఖాయం. కంటెంట్‌తో పాటు మేకింగ్, యాక్షన్ ఘట్టాలు ప్రేక్షకుల్ని అబ్బురపరుస్తాయి. కథలోని పాయింట్ కూడా ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరుస్తుంది' అని హ్యూమా ఖురేషి తెలిపింది. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ సినిమా వివిధ భారతీయ భాషల్లో భారీ స్థాయి లో విడుదలకు

# టీఆర్పీలపై కేంద్రం నిషేధం...




**హైదరాబాద్, జూలై 7, (అర్జున్ సమాచారం ప్రతినిధి)**

టీవీ చానెల్స్ కి కేంద్ర ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చింది. టీవీ చానెల్స్ ఆదాయానికి కొలమానం గా నిలిచే ఆర్ రేటింగ్స్ పై నిషేధం విధిస్తు కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ రేటింగ్స్ ఆధారంగానే టీవీ చానెల్స్ కి కమర్షియల్ యాడ్స్ వస్తుంటాయి. రేటింగ్స్ ని బట్టే టీవీ చానెల్స్ యాజమాన్యాలు భారీ రేంజ్ యాడ్స్ ద్వారా డబ్బులు సంపాదిస్తూ ఉంటారు. ఇకపై అలాంటి అవకాశాలు తగ్గిపోనున్నాయి. దేశం లోని అన్ని రకాల టీవీ చానెల్స్ ర్యాంకింగ్స్ , రేటింగ్స్ ని నిలిపివేస్తూ కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గతం లో ఈ టీఆర్పీ రేటింగ్స్ వ్యవహారం లో తీవ్రమైన వివాదాలు తలెత్తాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం న్యూస్ చానెల్స్ రేటింగ్స్ ని నిలిపివేసింది.ఇప్పుడు లేటెస్ట్ గా జనరల్ ఎంటర్టైన్మెంట్ , సినిమా , స్పోర్ట్స్ సహా అన్ని రకాల ఎంటర్టైన్మెంట్ చానెల్స్ కి కూడా రేటింగ్స్ ని నిలిపివేసింది. ఈ కఠిన నిర్ణయం వెనుక కారణాలు ఉన్నాయి. కొన్ని ఛానళ్ళు అనుచిత , అక్రమ పద్ధతులు అనుసరించడమే అందుకు ప్రధాన కారణం. బ్రాడ్కాస్ట్ ఆడియన్స్ రీసెర్చ్ కౌన్సిల్ లెక్కిస్తున్న ప్రస్తుత బార్–ఓ–మీటర్ల వ్యవస్థను కొన్ని పెద్ద నెట్ వర్కులు మేనేజ్ చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. తప్పుడు పద్ధతుల్లో రేటింగ్స్ ని పెంచుకొని ప్రకటనదారులు మోసం చేస్తున్నాయనే ఆరోపణలు ఈమధ్య కాలం లో ఎక్కువగా వెల్లువెత్తాయి. కేవలం రేటింగ్స్ రేసులో ముందంజలో ఉండడం కోసం ఛానళ్ళు కంటెంట్ లోని నాణ్యత ని దిగజారుస్తున్నారని , అది సమాజం పై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది.ప్రస్తుతం అమల్లో ఉన్న ఈ టీఆర్పీ రేటింగ్స్ విధానానికి ప్రత్యామ్నాయంగా పారదర్శకతతో కూడిన వ్యవస్థని తీసుకొని రావాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం సాంకేతిక నిపుణులు , ఐటీ రంగ నిపుణులతో కూడిన ఒక ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా సూచనల ప్రకారం డిజిటల్ సెట్–టాప్ బాక్సుల ద్వారా వచ్చే డేటాను రియల్–టైమ్లో పారదర్శకంగా చూసే విధానాన్ని ఈ ప్రత్యామ్నాయ వ్యవస్థ కోసం పరిశీలిస్తున్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం టెలివిజన్ ఇండస్ట్రీ ని , అడ్వర్టైజింగ్ రంగాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఎందుకంటే ప్రతీ ఏటా వేల కోట్ల రూపాయిల ఆదాయం యాడ్స్ రూపం లో వచ్చేవి , ఇవన్నీ రేటింగ్స్ ఆధారంగానే జరిగేవి. ఇప్పుడు కొత్త వ్యవస్థ అమ్మల్లోకి వచ్చే వరకు రేటింగ్స్ నిలిపివేయడం వల్ల వంద కోట్ల నష్టాలు వాటిల్లే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి రాబోయే రోజుల్లో ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో చూడాలి.

# విశాఖపట్నంలో ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ జీసీసీ ఏర్పాటు చేయండి

## ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ గ్లోబల్ సీఈవో ల్యూ జె చెయోల్, ఇండియా సీఈవో హాంగ్ జు జియోన్ లతో మంత్రి లోకేష్ భేటీ

**సియోల్ (అర్జున్ సమాచారం ప్రతినిధి )జులై. 7**

ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ (గ్లోబల్) సీఈవో ల్యూ జె చెయోల్ (వీతీ. ాఎబ ఝువ జష్ట్రవశీశ్రీ), ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ (ఇండియా) సీఈవో హాంగ్ జు జియోన్ (వీతీ. ఔశీఅస్త్ర జీబ జీవశీఅ)లతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సియోల్ లోని ఎల్ జీ ట్విన్ టవర్స్ లో విడివిడిగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ నోయిడా, బెంగళూరు ప్రాజెక్టులను విస్తరిస్తూ విశాఖపట్నంలో ఒక ఇంజనీరింగ్ సెంటర్/జీసీసీ ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. శ్రీసిటీ, దాని పరిసర ప్రాంతాల్లో డిస్ప్లే మాడ్యూల్స్, సెన్సార్లు, పవర్ ఎలక్ట్రానిక్స్ మొదలైన వాటి విడిభాగాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఐఓటీ, రోబోటిక్స్పై ఇన్నోవేషన్ ల్యాబ్లను అభివృద్ధి చేయడానికి ఆర్టీఐహెచ్తో కలిసి పనిచేయాలని కోరారు. క్యారియర్ (ఝుతీతీఱవతీ) సంస్థ తరహాలో వాణిజ్య ప్రయోజనాల కోసం చిల్లర్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఏర్పాటుచేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ (ఇండియా) సీఈవో హాంగ్ జు జియోన్ మాట్లాడుతూ... ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ (ఇండియా) భారతదేశ రిఫ్రిజిరేటర్ మార్కెట్ లో సుమారు 28%, వాషింగ్




మెషీన్లలో 33.5% వాటాను కలిగి ఉంది, ఎయిర్ కండిషనర్లలో రెండవ స్థానంలో ఉందని తెలిపారు. 1997లో భారతదేశ మార్కెట్ లోకి ప్రవేశించిన ఎల్ జీ ఇండియా గ్రేటర్ నోయిడా (యూపీ), రంజన్ గావ్, పూణే (మహారాష్ట్ర)లలో ప్లాంట్లను నిర్వహిస్తోంది. కొత్తగా ఏపీలోని శ్రీసిటీలో రూ. 5,000 కోట్ల వ్యయంతో 3వ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మిస్తోంది. దీనిద్వారా సుమారు 1,500 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

# తప్పనిసరిగా రేబిస్ టీకాలు వేయించాలి! జిల్లా కలెక్టర్ కుమార్

**అర్జున్ సమాచారం జులై 07 మంచిర్యాల ప్రతినిధి:**

కుక్కలు, పిల్లలకు తప్పనిసరిగా రేబిస్ టీకాలు వేయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల పట్టణంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత రేబిస్ టీకాల కార్యక్రమానికి జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డా. యాకూబ్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ సుదమల్ల హరికృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెంపుడు జంతువుల యజమానులు తప్పనిసరిగా కుక్కలు, పిల్లలకు రేబిస్ టీకాలు వేయించాలని తెలిపారు. మనుషుల నుండి జంతువులకు, జంతువుల నుండి మనుషులకు జూనోటిక్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, రైతులు, పశు పోషకులు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, జంతువులకు సకాలంలో టీకాలు వేయించాలని తెలిపారు. అనారోగ్యంతో ఉన్న జంతువులను వేరుగా ఉంచడం, పాలు, మాంసాన్ని పరిశుభ్రంగా నిర్వహించడం, చనిపోయిన జంతువులను శాస్త్రీయ పద్ధతిలో పారవేయడం, అనుమానాస్పద లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే పశు వైద్యులను సంప్రదించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రేబిస్ వ్యాధి 100 శాతం నివారించ దగినదని, కుక్కలు, పిల్లలకు క్రమం తప్పకుండా రేబిస్ టీకాలు వేయించడం ద్వారా కుటుంబాలు, సమాజాన్ని సురక్షితంగా ఉంచవచ్చని తెలిపారు. ఆరోగ్యకరమైన జంతువులు – ఆరోగ్యకరమైన మనుషులు – ఆరోగ్యకరమైన సమాజం లక్ష్యంతో అందరం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా 32 పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డా. శాంతి రేఖ, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సోనియా, సహాయకులు గోవర్ధన్, గోపాలమిత్ర వేణు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాలల భవిష్యత్తే దేశ ప్రగతికి పునాది!

## ఇందారం పాఠశాలలో ఘనంగా బాల సభ.

**అర్జున్ సమాచారం జులై :07 మంచిర్యాల ప్రతినిధి:**

జైపూర్ మండల ఇందారం గ్రామం, బాలల సమగ్రాభివృద్ధే దేశ ప్రగతికి బలమైన పునాదని గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బాల సభ కార్యక్రమం మంగళవారం ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపసర్పంచ్ ఎల్కటూరి శివ అధ్యక్షతన ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భారత పౌరులని అన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, బాలల భద్రత, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. తన చిన్ననాటి అనుభవాలను పంచుకొని క్రమశిక్షణ, కష్టపడి చదివే అలవాటు, మంచి నడవడికతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ప్రధానోపాధ్యాయులు బాల సభ నిర్వహణ ఉద్దేశాలను వివరించారు. విద్యార్థులు పాఠశాల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, ఆరోగ్య పరిరక్షణ అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు ముక్త సంతోష్, ఆకుతోట లావణ్య చందు, మాడుగుల శంకర్, దగ్గుల రమేష్, గ్రామ కార్యదర్శి ప్రశాంత్, కారోబార్ బషీర్, జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎం.డి. జైనొద్దీన్, పాగల పున్నం యాదవ్, నల్లి శ్రీకాంత్, యువ నాయకుడు చిప్పకుర్తి సతీష్ పాల్గొన్నారు.






# శాస్త్రీయ దర్యాప్తుతోనే నేరాల నియంత్రణ సాధ్యం: సీపీ అంబర్ కిశోర్ ఝా

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 07**

నేరాల దర్యాప్తును శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం ద్వారా కేసుల ఛేదన మరింత సమర్థవంతంగా జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్లో నిర్వహించిన కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పోలీస్ అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.డ్యూటీ మీట్ అనేది కేవలం అవార్డులు, రివార్డులు అందుకునే కార్యక్రమం కాదని, పోలీస్ సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని రోజువారీ విధుల్లో స్వీయ సమీక్ష చేసుకునే ఉత్తమ వేదిక అని సీపీ పేర్కొన్నారు. పోటీల్లో గెలుపు, ఓటముల కంటే అందులో పాల్గొనే అధికారులు పొందే అనుభవమే ముఖ్యమని, ఇక్కడ నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తే పనితీరు మరింత మెరుగుపడుతుందని తెలిపారు.శాస్త్రీయ దర్యాప్తు, వేలిముద్రల విశ్లేషణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, కేసుల దర్యాప్తులో అనుసరించాల్సిన విధానాలపై ఈ డ్యూటీ మీట్ ద్వారా సమగ్ర అవగాహన లభిస్తుందని చెప్పారు. అలాగే సంక్లిష్ట కేసుల పరిష్కారంలో అధికారులు తమ అనుభవాలు, ఆలోచనలను పరస్పరం పంచుకునేందుకు ఇటువంటి సమావేశాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ డ్యూటీ మీట్లో ప్రతిభ కనబరిచిన అధికారులు కాళేశ్వరం జోన్ తరపున హైదరాబాద్లోని మల్కాజిగిరిలో జరిగే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొంటారని వెల్లడించారు.కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్, యాంటీ సబోటేజ్ చెక్, కంప్యూటర్ అవగాహన, డాగ్ స్క్వాడ్ విభాగాల్లో రాత, ప్రాయోగిక పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్, వివిధ విభాగాల ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, కాళేశ్వరం జోన్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.